# సాక్షి 24|7

గుంటూరు

మంగళవారం 29-8-2017


## కౌలు రైతుకు కన్నీరేనా?



- జిల్లాలో 2.50 లక్షల మంది
- 70 శాతం భూమి సాగుచేసేది వీరే
- అయినా అందని బ్యాంకర్ల రుణాలు, ప్రభుత్వ సబ్సిడీలు

3లో



కళ్లు చెదిరే కిక్‌లు... అద్భుత బ్లాక్‌లు... గాలిలోనే క్రీడాకారుల డైవ్‌లు... వారిని ఉత్సాహపరుస్తూ సహచరుల కేకలతో విజయవాడ డీఆర్‌ఆర్ ఇండోర్ స్టేడియం మార్మోగింది. సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ సోమవారం ప్రారంభమైంది.

9లో

# పేదలపై ప్రతాపమా!

## అంధకారంలో గోవిందాపురం

పులిచింతల ప్రాజెక్టు కోసం భూమి, ఇళ్లు త్యాగం చేసిన వారిని సైతం రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోంది. తాగునీరు, విద్యుత్ సరఫరా నిలిపివేసి అగచాట్లకు గురిచేస్తోంది. పది రోజులుగా తాగునీరందక, విద్యుత్ సరఫరా లేక గోవిందాపురం గ్రామస్తులు అంధకారంలో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.



గోవిందాపురం గ్రామం (ఇన్‌సెట్‌లో) గ్రామానికి నీరు రాకుండా ప్యానల్‌కు సంబంధించిన ఫ్యూజులు పీకేసిన దృశ్యం

- తాగునీరు, విద్యుత్ సరఫరా నిలిపివేత
- అధికార పార్టీ నేతలే బోరు, మోటారు తీసేశారు
- పది రోజులుగా తాగునీరు కరువు
- నాలుగు రోజులుగా విద్యుత్ లేక అంధకారం
- అల్లాడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు

2లో

## రేపు హెచ్‌ఎం పోస్టుల భర్తీకి కౌన్సెలింగ్

**జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.రఘుకుమార్**

**గుంటూరు ఎడ్యుకేషన్ :** జిల్లాలో ఖాళీగా ఉన్న గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఈ నెల 30న పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.రఘుకుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 32 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సీనియారిటీ ప్రాతిపదికన స్కూల్ అసిస్టెంట్లతో వాటిని భర్తీ చేస్తామని చెప్పారు. డీఈవో పూల్‌లో ఉన్న 80 మంది ఉపాధ్యాయులకు బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగులు కల్పిస్తామని వివరించారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి గ్రేడ్–2 హెచ్‌ఎం పోస్టుల భర్తీ కోసం కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. డీఈవో పూల్‌లో ఉన్న టీచర్లతో పాటు, ప్యానల్ జాబితాలో ఉన్న స్కూల్ అసిస్టెంట్లు బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## రూ.1.25కోట్లకు కుచ్చుటోపీ

**వినాయక విగ్రహ తయారీదారుడి మోసం**

**చిల్లకల్లు (జగ్గయ్యపేట) :** వినాయకుడి బొమ్మల తయారీదారుడు పలువురు వ్యాపారస్తుల వద్ద నుంచి రూ.1.25కోట్లు అప్పుగా తీసుకుని ఉడాయించిన ఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. గుజరాత్‌కు చెందిన సైదేశ్ జగ్గయ్యపేట ఎంపీడీవో కార్యాలయం సమీపంలో వినాయకుడి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసుకుని 14 ఏళ్లుగా వ్యాపారం సాగిస్తున్నాడు. ఏటా వినాయకచవితికి విగ్రహాల తయారీకి గ్రామంలోని పలువురు వ్యాపారస్తుల నుంచి డబ్బును అప్పుగా తీసుకుని, అనంతరం వడ్డీతో సహా చెల్లిస్తుంటాడు. నమ్మకంగా వ్యాపారం చేస్తుండడంతో వ్యాపారులు కూడా ఆ వ్యక్తికి రుణం ఇచ్చేవారు. ఈ నేపథ్యంలో రెండేళ్లుగా గ్రామంలోని దాదాపు 50 మంది నుంచి రూ.1.25 కోట్లను సైదేశ్ అప్పుగా తీసుకున్నారు. అయితే, సోమవారం తెల్లవారుజామున సైదేశ్ కుటుంబ సభ్యులతో సహా తాను ఉంటున్న ఇళ్లు ఖాళీ చేసి పరారయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న వ్యాపారులు ఆందోళన చెందారు. వారంతా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా.. ఇది సివిల్ కేసు అని ఫిర్యాదు తీసుకోమంటూ సిబ్బంది చెప్పినట్లు వ్యాపారులు తెలిపారు.



# పేదలపై ప్రతాపమా!

**సాక్షి, అమరావతి బ్యూరో :** మాచవరం మండలం గోవిందాపురం గ్రామం పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో ఒకటి. ఈ ప్రాజెక్టు కోసం గ్రామస్తులు తమ భూములు, ఇళ్లు త్యాగం చేశారు. వారికి కేటాయించిన పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రస్తుత ప్రభుత్వం వాటిని పక్కన పెట్టేసింది. ప్రస్తుతం గ్రామస్తులు నివసిస్తున్న గ్రామానికి మాత్రం విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసి కక్షసాధింపులకు దిగుతోంది. కనీసం సర్పంచ్‌కి, గ్రామస్తులకు ముందస్తు సమాచారం కూడా లేకుండా అధికార పార్టీ నేతలే దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తున్నారు. పది రోజుల క్రితం తాగునీటి సరఫరా నిలిపివేయగా, వినాయక చవితి పండుగ రోజు గ్రామం మొత్తానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. గ్రామస్తులు అధికారుల ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నా ఫలితం లేకపోయింది. తాము ఏమీ చేయలేమని వారు చేతులెత్తేయడం గమనార్హం.

**వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులైనందునే..**

గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారనే దుగ్ధతోనే అధికారపార్టీ నేతలు వారిపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. బలవంతంగా గ్రామానికి సంబంధించి తాగునీటి వనరు అయిన బోరు, మోటారును పదిరోజుల క్రితమే పీకేశారు. స్థానికంగా ఉన్న చేతిపంపు నీటితోనే గ్రామస్తులు కాలం వెళ్లదీస్తున్నారు. దీనికితోడు నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరా కూడా తొలగించడంతో వర్షాలకు తోడు, అటవీ ప్రాంతంలో గ్రామం ఉండటంతో రాత్రివేళ అంధకారంలో 200 మంది గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. రాత్రి వేళ పాములు, విష పురుగుల బారిన పడితే తమకు దిక్కెవరని కన్నీరుమున్నీరవుతున్నారు.

**ఇదేమి వివక్ష?**

ప్రజలను సమానంగా చూడాల్సిన ప్రభుత్వం పార్టీల పేరుతో వివక్షలకు దిగటంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ముంపు గ్రామం గోవిందాపురంలో అధికార పార్టీకి అనుకూలంగా ఉండేవారు గ్రామానికి సమీపంలో పునరావాస కాలనీ నిర్మించుకున్నారు. ఆ కాలనీకి మాత్రం అధికారులు విద్యుత్తుతో పాటు, మౌలిక వసతులు కల్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలం వర్గీయులు మోర్జంపాడులో ఇళ్లు నిర్మించుకుంటున్నారు.. ఇళ్లు ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయి. ఆ కాలనీకి ఇప్పటి వరకు విద్యుత్తు సౌకర్యం కల్పించలేదు. మౌలిక వసతుల జాడే లేదు. నియోజకవర్గానికి చెందిన అధికార పార్టీ నేత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గీయులను ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతోనే కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కక్షసాధింపు చర్యలు దారుణం

- ప్రభుత్వ తీరుపై వైఎస్సార్‌సీపీ నేత కాసు మహేష్‌రెడ్డి ఆగ్రహం
- అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి**

**గుంటూరు వెస్ట్ :**

పులిచింతల ప్రాజెక్టుకు భూములు, ఇళ్లు ఇచ్చిన పేదలపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం గుంటూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం అధికారులను ఉసిగొల్పి అమాయకులపై వేధింపులకు దిగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు వ్యక్తిగత కక్షలతో గోవిందాపురంలో నివసిస్తున్న దాదాపు 200 మందిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారులు కూడా శాసన సభ్యుడి ఆదేశాల మేరకే ఈ పని చేశామని చెప్పడం దారుణమన్నారు. విద్యుత్ సౌకర్యం లేక గ్రామస్తులు అంధకారంలో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారని, వారికేమైనా జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్రామస్తుల సమస్యలను సోమవారం గుంటూరులో మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ కోన శశిధర్‌ను కలిసి వివరించారు. గ్రామస్తులతో కలసి కలెక్టర్‌ను కలిసిన ఆయన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

### ఇంత దయలేని పాలన ఎప్పుడూ చూడలేదు



ఇంత దయలేని పాలనను ఎప్పుడూ చూడలేదు. బీదవారిపైనా వీరి ప్రతాపం? నీళ్లు తొలగించారు, విద్యుత్ కట్ చేశారు. ప్రభుత్వం, అధికారులే ఇలా చేస్తే ఎవరికి చెప్పుకోవాలి. కేవలం కక్షసాధింపు కోసమే ఈ పనిచేస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. కలెక్టర్‌కు సమస్యను వివరించాం. ఆయన మా అందరికీ న్యాయం చేస్తారని భావిస్తున్నాం.

– ఎం.రామ నరసమ్మ, గోవిందాపురం సర్పంచ్

### యరపతినేని కక్షసాధింపునకు యత్నిస్తున్నారు



పేరుకే ముంపు గ్రామం అని చెబుతున్నారు. వాస్తవానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని రాజకీయ కక్షతోనే ఇదంతా చేస్తున్నారు. ఉన్న ఫళంగా కరెంట్ తీసేస్తే ఎలా బతకాలి. మా ప్రాంతం అడవికి దగ్గరగా ఉంటుంది. పిల్లా పాపలతో జీవిస్తున్నాం. ఏమైనా అయితే ఎవరు బాధ్యులు. కాసు మహేష్‌రెడ్డి మా తరపున పోరాడుతున్నారు. ఆయన వెంటే మేమంతా ఉంటాం.

– పి.శేషిరెడ్డి, గోవిందాపురం

### వసతులు ఉంటే వెళ్లిపోతాం



ఇది పులిచింతల ముంపు గ్రామం. ఎప్పటికైనా వెళ్లాల్సిందే. మాకు ప్రత్యామ్నయంగా మోర్జంపాడులో నిర్మిస్తున్న గృహాలు ఇంకా పూర్తి కాలేదు. అందుకే ఇక్కడ ఉన్నాం. అక్కడ ఇళ్లు పూర్తయ్యి, నీరు, విద్యుత్ ఉంటే ఎప్పుడైనా వెళ్లిపోవడానికి సిద్ధంగానే ఉన్నాం. ఈ విషయమే అధికారులకు చెప్పాం. అయినా వినలేదు. మూడు రోజులుగా కరెంట్ లేదు. పిల్లలతో చాలా ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం ఈ విషయం గమనించాలి. మాలాంటి బీదలతో రాజకీయాలు చేస్తే ఎలా. కలెక్టర్ మాకు న్యాయం చేయాలి.

– హనుమంతు, గోవిందాపురం

## టేబుల్ టెన్నిస్ జిల్లా జట్లు

**గుంటూరు స్పోర్ట్స్ :** సెప్టెంబర్ 21 నుంచి 24 వరకు అనంతపురంలో పాల్గొనే జిల్లా టేబుల్ టెన్నిస్ జట్లను టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కడియాల ప్రవీణ్ కృష్ణ సోమవారం ప్రకటించారు. ఈ నెల 27న జరిగిన జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసినట్టు తెలిపారు. మహిళల విభాగంలో పెద్ది శ్వేత, భవ్య, కీర్తి, లక్ష్మీ, హరిక, రమ్య. పురుషుల విభాగంలో ఎ.జగదీష్, ఎ.గౌతమ్ కృష్ణ, వంశీకృష్ణ, తులసీరామ్, సురేంద్రనాథ్. బాలుర విభాగంలో భరత్, సూరజ్, తనోజ్,ప్రణవ్ ఎంపికయ్యారని చెప్పారు.

# కౌలు రైతుకు కన్నీరేనా!



జిల్లాలో కౌలు రైతు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రకృతి విపత్తులు, చీడ పీడల వల్ల పంట నష్టాలు జరిగినప్పుడు వారికి పరిహారం రావట్లేదు. బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, బీమా వంటి సదుపాయాలు వారిని చేరడం లేదు. దీంతో నూటికి 70 శాతం భూమిని సాగు చేస్తున్న జిల్లాలోని 2.5 లక్షల మంది కౌలు రైతులకు చివరకు కన్నీరే మిగిలే పరిస్థితులు నెలకొన్నాయి.



పత్తి చేలో గుంక తోలుతున్న కౌలు రైతు (అంతర చిత్రం) ప్రభుత్వం పంపిణీ చేసే రుణ అర్హత కార్డు

- పెరుగుతున్న పెట్టుబడులు
- అందని ప్రభుత్వ సాయం

అమరావతి (పెదకూరపాడు) : ప్రస్తుతం గ్రామాలలో భూ యజమానులు వ్యవసాయం చేయటం లేదు. వారు భూమిని కౌలు ఇచ్చేస్తున్నారు. ఇలా జిల్లాలో సుమారు 70 శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారు. అయితే, వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు ఏవీ అందడం లేదు. దీంతో అప్పుల పాలై పలువురు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

**సాగు చట్టం వల్ల ఒరిగిందేమీ లేదు**

కౌలు రైతులకు ప్రోత్సాహకాలు అందించాలనే ఉద్దేశంతో 2011లో ప్రభుత్వం భూ అధీకృత సాగు చట్టం అమల్లోకి తెచ్చింది. భూ అధీకృత రైతులను గుర్తించేందుకు ఉద్దేశించిన ఈ చట్టం కూడా కౌలు రైతులను ఆదుకోవట్లేదు.

**ఆదుకోని రుణార్హత కార్డు**

కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వటానికి, ప్రభుత్వ పోత్సాహకాలు అందచేయటానికి రాష్ట్ర ప్రభుత్వం రుణ అర్హత కార్డులను పంపిణీ చేసింది. జిల్లాలో 2.5 లక్షల మంది కౌలు రైతులు ఉంటే గత మూడేళ్లుగా వరుసగా సుమారు 40 వేలు, 27 వేలు, 23 వేల కార్డులు మాత్రమే అందించింది. ఈ కార్డుల వల్ల కూడా ఎలాంటి ప్రయోజనం కలగకపోవటంతో కౌలు రైతులు ఈ ఏడాది వీటిని తీసుకోవడానికి ఆసక్తి చూపటం లేదు. అయితే, దేవాదాయ, అసైన్డ్ భూములకు రుణఅర్హత కార్డులు కూడా ఇవ్వటం లేదు.

**పెరుగుతున్న పెట్టుబడులు..**

ఏయేటికాయేడు సాగుకు పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. గతంలో కం టే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలి రేట్లు విపరీతంగా పెరిగాయి. వీటికితోడు కౌలు రేట్లు కూడా భారీగా పెరగటంతో కౌలు రైతులకు నానాటికి ఖర్చులు పెరిగిపోతున్నాయి. గతంలో ఎకరా సాగు చేయటానికి సుమారు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చయ్యే ది. అది ఇప్పుడు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చవుతోంది. అదేమిర్చి పంట వేస్తే లక్షకుపైగా ఖర్చు చేయాల్సిందే.గతం కంటే ప్రస్తుతం ఎకరాకు రూ.25 వేలు వర కు పెట్టుబడులు పెరిగిపోయాయి.

**మూడేళ్ళుగా ఇచ్చింది రూ.43 కోట్లు..**

గత మూడేళ్లుగా జిల్లాలో వ్యవసాయం కోసం వివిధ బ్యాంకుల ద్వారా వందల కోట్ల రూపాయలు రుణాలు ఇస్తే అందులో కౌలు రైతులకు గ్రూపు రుణాలు, వ్యక్తిగత రుణాల కింద ఇచ్చింది కేవలం రూ.43 కోట్లు మాత్రమే. వందల కోట్ల రూపాయలు వ్యవసాయ రుణాలను భూమికి దూరంగా ఉన్న వ్యవసాయం చేయని భూ యజమానులు పొందటంతో సాగు చేసే కౌలు రైతులు ప్రైవేటుగా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందిప

**కౌలు రైతుల్లో నేటికీ అయోమయం**

ఒకపక్క ఖరీఫ్ సీజన్ మొదలై రెండు నెలలు దాటినా కౌలు రైతులు బ్యాంకుల నుంచి రుణాలు అందించటంలో జాప్యం జరుగుతూనే ఉంది. దీంతో రుణాలు అందుతాయో లేదోనని అయోమయ స్థితిలో ఉన్న కౌలు రైతులు అధిక వడ్డీలకు అప్పులు, ఇంట్లో ఉన్న బంగారం తాకట్టు పెట్టి సాగు చేయాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా బ్యాంకుల ద్వారా నేరుగా రుణాలు, పంటల బీమా సదుపాయం. ప్రకృతి విపత్తుల నుంచి నష్ట పరిహారం, ప్రభుత్వ సబ్సిడీలు అందించే విధంగా చర్యలు తీసుకుని కౌలు రైతులను కాపాడకపోతే వ్యవసాయం కుంటుపడుతుంది.

### కౌలు చెల్లించలేకపోతున్నాం..



గతేడాది గిట్టుబాటు ధర లేక నష్టాలు చవి చూడటంతో భూములకు కౌలు కట్టలేకపోతున్నాం. వ్యవసాయ ఖర్చు పెరిగినా, ఆదాయం తగ్గినా కౌలు మాత్రం తగ్గటం లేదు. నీటి వసతి ఉన్న పొలాలకు రూ.15 వేల నుంచి రూ.20 వేలు ఉండగా మిగిలిన భూములు రూ.10 వేలు కౌలు కట్టాల్సి వస్తోంది. భవిష్యత్‌లో ఇలా అయితే సాగు చేయలేం.

– కళ్లం భాస్కరరావు, కౌలు రైతు, నెమలికల్లు

### ప్రయోజనాలు అందేలా చూడాలి..



ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని ప్రయోజనాలు కౌలు రైతులకు అందేటట్లు చూడాలి. నష్ట పరిహారం, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీలు కౌలు రైతులకు అందించేలా ప్రభుత్వం విధి విధానాలు రూపొందించాలి. కౌలు రైతులకు కూడా పంటల బీమా సౌకర్యం కల్పించాలి. లేదంటే కౌలు రైతుల మనుగడ కష్టంగా మారుతుంది.

– ఆర్.రామకృష్ణనాయక్, రైతు, పెదమద్దూరు

### పాలకులు పట్టించుకోవట్లేదు..

ఏళ్ల తరబడి నష్టాలు చవి చూస్తున్నా పాలకులు పట్టించుకోవటం లేదు. వ్యవసాయం చేసేవారిలో సుమారు 70 శాతం మంది కౌలు రైతులే. వీరిని నిర్లక్ష్యం చేస్తే వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసినట్లే. ఇప్పటికైనా కౌలు రైతులకు పెట్టుబడికి రుణాలు, సాగుకు సబ్సిడీలు అందించి ఆదుకోవాలి.

– చింతల భాస్కరరావు, అధ్యక్షుడు, అమరావతి ఏరియా రైతు సంఘం

## ఆత్మహత్యకు యత్నించిన ఆర్ఐపై బదిలీ వేటు



షేక్ దరియావలి

సత్తెనపల్లి : పాలకుల ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యకు యత్నించిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) – 1 షేక్ దరియావలిపై బదిలీ వేటు పడింది. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఎదురుగా 40 ఏళ్లుగా ది సత్తెనపల్లి క్లబ్ పేరుతో రిక్రియేషన్ క్లబ్ నడుస్తోంది. దీనిలో కేవలం క్యారమ్స్ ఆడుకుంటూ ఉంటారు. ఈ క్లబ్‌కు కార్యదర్శిగా వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ నాగుర్ మీరాన్ వ్యవహరిస్తుండటంతో పట్టణానికి నడిబొడ్డున ఉన్న ఈ క్లబ్ నుంచే పార్టీ కార్యకలాపాలు జరుగుతున్నాయని, విలువైన ఆస్తిని ఎలాగైనా స్వాధీన పర్చుకోవాలని పాలకులు ఎత్తుగడ వేశారు. పథకం ప్రకారం పోలీసులను పంపి క్లబ్‌లో తనిఖీలు జరిపి అక్కడ మద్యం సేవిస్తున్నారని, బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారంటూ అక్రమ కేసులు బనాయించారు. కొందరిని అదుపులోకి తీసుకొని కేసులు కూడా నమోదు చేశారు. మరి కొద్ది రోజులకు పోలీసులు దగ్గర ఉండి సామాను మొత్తం బయటకు తరలింపచేసి క్లబ్‌ను స్వాధీనపర్చుకున్నారు. అక్కడ ప్రభుత్వానికి చెందిన గృహ నిర్మాణ శాఖ, మెప్మా కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు బోర్డులు ఏర్పాటు చేశారు. రాజకీయ కక్ష సాధించేందుకు ఈ వ్యవహారం అంతా పోలీసులను ఉపయోగించి పాలకులు చేశారని, ఎలాంటి డ్యూ ప్రాసెస్ లేకుండా 40 ఏళ్ళుగా ఉంటున్న భవనాలను అర్థాంతరంగా ఎలా స్వాధీన పర్చుకుంటారని క్లబ్ కార్యదర్శిగా ఉన్న నాగుర్ మీరాన్ న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఈ క్రమంలో న్యాయస్థానానికి అందించేందుకు అవసరమైన ఫైల్ రెవెన్యూ అధికారులు తయారు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో క్లబ్ వ్యవహారంలో ఫైల్ తయారుచేస్తే తన మెడకు ఉచ్చు బిగుస్తుందోననే భయంతో ఆర్ఐ దరియావలి అన్నపానీయాలు కూడా ముట్టకుండా ఆందోళన చెందాడు. చివరకు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆర్ఐ దరియావలి తన గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకునేందుకు యత్నించాడు. అదే సమయంలో సర్వేయర్ రఘుపతి గమనించి బయటకు లాగేయడంతో ప్రాణపాయం నుంచి బయటపడ్డాడు. దీనిపై డివిజన్‌స్థాయి రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్యకు యత్నించినట్లు ఆర్ఐ దరియావలి నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. అప్పటి నుంచి దరియావలి విధులకు హాజరు కాకుండా సెలవులో ఉన్నారు. సరిగ్గా 34 రోజుల తరువాత సోమవారం ఆర్ఐ దరియావలిని పెదనందిపాడుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయన స్థానంలో ఇక్కడికి ఆర్ఐగా ఎవరినీ ఇంకా నియమించలేదు.

## రేపు మరోసారి మెజిస్టీరియల్ విచారణ

ఫిరంగిపురం (తాడికొండ) : క్వారీ కార్మికుల మృతి ఘటనపై బుధవారం మరోసారి తెనాలి ఆర్డీవో నరసింహులు మృతుల కుటుంబ సభ్యులను మెజిస్టీరియల్ విచారణ చేపట్టనున్నారు. గత మే 27న కార్మెల్ కొండపై రాళ్ళ క్వారీలో జరిగిన ప్రమాదంలో ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఇప్పటికే ఈనెల 9న తహసీల్దారు కార్యాలంయలో మృతుల కుటుంబ సభ్యులను విచారించారు. మళ్ళీ మరోసారి విచారణ బుధవారం కొనసాగిస్తున్నట్లు తహసీల్దారు జగన్నాధం పార్ధసారధి తెలిపారు.





## రైల్వే డివిజనల్ ఆసుపత్రి ఎదుట నిరసన


- డాక్టర్ల నిర్లక్ష్యంపై యూనియన్ నాయకుల ఆగ్రహం
- స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక



నినాదాలు చేస్తున్న యూనియన్ నాయకులు, కార్మికులు

లక్ష్మీపురం (గుంటూరు) : గుంటూరు రైల్వే డివిజన్ ఏర్పడినప్పటి నుంచి రైల్వే కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం అందించడంలో రైల్వే సమగ్ర ఆసుపత్రి పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక రైల్వే సమగ్రాసుపత్రి వద్ద సోమవారం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ రైల్వే ఆసుపత్రిలో డాక్టర్లు కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్యం చేయడంలో పూర్తిగా అలసత్వం, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైల్వే బోర్డు చైర్మన్ అశోక్ లహరికి కూడా దీనిపై తెలిజేశామన్నారు. దీంతో ఆయన ఆదేశాలు కూడా జారీ చేశారని చెప్పారు. వాటిని కూడా పట్టించుకోకుండా డాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దీనికితోడు హైదరాబాద్, విజయవాడ వెళ్ళి వైద్యం చేయించుకోవాలని సూచిస్తున్నారని వాపోయారు. వీటిని దృష్టిలో పెట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టామని చెప్పారు. తీరు మార్చుకోకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డీఆర్ఎమ్ వీజీ భూమాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జోనల్ వర్కింగ్ అధ్యక్షుడు ఏవీ సుబ్బారావు, డివిజనల్ ట్రెజరర్ రవిశంకర్, డివిజనల్ అధ్యక్షులు నారాయణరెడ్డి, నాయకులు ఏడీఎస్. సాంబశివరావు, ఎంవీ ప్రసాద్, మంజునాథ్ పాల్గొన్నారు.

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : బాపట్ల - అంజయ్య : 95055 17849 ; బాపట్ల టౌన్ - కోటేశ్వరరావు : 96762 03348
కర్లపాలెం - ఏడుకొండల రెడ్డి : 98665 59513 ; పిట్టలవానిపాలెం - కోటి రెడ్డి : 93916 59196



## ఈరోజు

**ఆధ్యాత్మికం**

**పిట్టలవానిపాలెం:** మండలంలోని ఖాజీపాలెం కాశీవిశ్వనాథస్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

**వైద్యం సేవలు**

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సాధారణ వ్యాధులకు చికిత్స, దంత వైద్యం, పిప్పి పళ్లను ఉచితంగా పీకడం, ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు, కాన్పులు చేస్తారని పిట్టలవానిపాలెం క్లస్టర్ డాక్టర్ జరీనా తెలిపారు. అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. హెచ్‌బీ, హెపటైటిస్–బి, బ్లడ్‌గ్రూపు, బ్లడ్ షుగర్, టైఫాయిడ్, మలేరియా, యూరిన్ ఎనాలసిస్ లాంటి రక్త పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు.

**కరెంటు బిల్లులు**

మండలంలోని భవనంవారిపాలెం, కోడూరు గ్రామాల్లో మంగళవారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని ఏఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భవనంవారిపాలెం, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కోడూరు గ్రామాల్లో కరెంటు బిల్లులు చెల్లించవచ్చని సూచించారు.

**కర్లపాలెం:** తుమ్మలపల్లి గ్రామంలో రామాలయం వద్ద, ఎంవీరాజుపాలెం పాఠశాల వద్ద మంగళవారం విద్యుత్ సిబ్బంది కరెంటు బిల్లులు చెల్లించుకుంటారని విద్యుత్ ఏఈ యల్లావుల కోటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ బిల్లులు చెల్లించుకుంటామని ప్రస్తుత బిల్లులతోపాటు పాత బకాయిలు ఉన్నవారు చెల్లించి రసీదు తీసుకోవాలని ఆయన సూచించారు.

## వెండితెర తెలుగు/హిందీ



**బాపట్ల**

| | |
|---|---|
| నేనే రాజు నేనే మంత్రి | విజయకృష్ణ |
| అర్జున్‌రెడ్డి | అన్నపూర్ణ |
| ఆనందో బ్రహ్మ | అలంకార్ |
| జయజానకీ నాయక | శ్రీనివాస |

**ఖాజీపాలెంలో..**

| | |
|---|---|
| నేనే రాజు నేనే మంత్రి | విజయలక్ష్మి |

**కర్లపాలెంలో..**

| | |
|---|---|
| వివేకం | తిరుమల వెంకటేశ్వర |

**పిట్టవానిపాలెంలో...**

| | |
|---|---|
| జయజానకీ నాయక | వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్ |

# అధ్వానంగా రహదారులు



గుంతలమయంగా మారిన రహదారి



సత్యనారాయణపురం వద్ద రహదారి దుస్థితి



ప్రమాదకరంగా రోడ్డుపై ఉన్న గుంతలు

- పాడైన పెదపాడు రహదారి
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

**పిట్టలవానిపాలెం:** మండలంలోని అలకాపురం శివారు సత్యనారాయణపురం గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. పల్లెబాటల అభివృద్ధి ఏ మాత్రం ముందుకు సాగటం లేదు. రహదారులను అభివృద్ధి చేస్తామంటూ అధికారులు, ప్రజాప్రతినిధుల మాటలు నీటిమీద రాతలుగానే మిగిలిపోతున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2010లో రూ.52.45 లక్షలతో అలకపురం నుంచి సత్యనారాయణపురం ఎస్టీకాలనీ వరకు తారురోడ్డును నిర్మించారు. అయితే నిర్మించిన కొద్దికాలానికే రోడ్డు గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలకు ఈరోడ్డుపై ప్రయాణించాలంటే ప్రత్యక్ష నరకం కనిపిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ‘మీ కోసం’లో ఒక అర్జీ

**పిట్టలవానిపాలెం :** పిట్టలవానిపాలెం మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం గ్రామానికి చెందిన ఓ వితంతువు పింఛన్ కోరుతూ అర్జీ అందించినట్లు తహసీల్దార్ చిన్నం సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో కాశీవరప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాష, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ మోహనరావు, ఈవోపీఆర్డీ వి.సుజాత, ఏపీఎం సుజాత, నీటిపారుదల శాఖ ఏఈ పవన్‌కుమార్, కరెంటు ఏఈ పెరుగు శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, వెంకట సుబ్బమ్మ తదితరులు ఉన్నారు.




మీ కోసం కార్యక్రమానికి హాజరైన అధికారులు

## మోతాదుకు మించి భాస్వరాన్ని వాడరాదు

**చెరుకుపల్లి :** రైతులు వరి సాగులో వేరు వ్యవస్థ పటిష్ఠంగా ఉండాలంటే భాస్వరం ఎరువులను వాడాలని మండల వ్యవసాయాధికారి వి.వేణుగోపాల్ అన్నారు. స్థానిక ఏవో కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నత్రజని పోటాష్ పోషకపదార్థాలను మొదటి దశ నుంచి చివరి దశ వరకు వాడుకోవచ్చునన్నారు. భాస్వరం మాత్రం తక్కువ మోతాదులో కాంప్లెక్స్ ఎరువు రూపంలో కలిపి వినియోగించుకోవాలన్నారు. పంట మొదటి దశలో సిఫార్సుకు మించి ఎక్కువ మోతాదులో వాడకూడదని ఆయన సూచిం చారు. కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

# నీటమునిగిన వరినాట్లు

**నిజాంపట్నం :** ఆదిలోనే హంసపాదులా మారింది మండలంలోని రైతుల పరిస్థితి. ఆయకట్టు చివరిభూములకు సాగునీరు అందక నానాకష్టాలుపడి నాటు వేస్తే కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాతంలోని పొలాలు ముంపుకు గురయ్యాయి. మండలంలో గత రెండు రోజులుగా ఒక మోస్తరు నుంచి అతిభారీ వర్షం కురవడంతో ఇటీవల నాట్లు వేసిన వరినాటు కొంత మేర ముంపు బారిన పడ్డాయి. గరువుపాలెం గ్రామంలోని శివారులో సుమారు 50 ఎకరాలలో రైతులు మూడు రోజుల క్రితం నాట్లు వేశారు. అయితే కురిసిన వర్షానికి నారు మొక్కలు మొత్తం నీటమునిగి పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన నెలకొంది. భారీ వర్షానికి అప్పులు చేసి వేసినా నారుమళ్లు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు పారుదల లేకపోవడంతో రైతులు వాపోతున్నారు. నామమాత్రంగా డ్రైన్ పనులను చేసి చేతులుదులుపుకుంటున్నారే మురుగునీరు నిల్వ ఉండకుండా బయటకు మళ్లించే మార్గం చేయడం లేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**జలమయమైన రోడ్లు..**

మండలంలో కురిసిన భారీ వర్షానికి అంతర్గత రహదారులతో పాటు పలుగ్రామాల్లోని ప్రధాన రహదారులు నీటమునిగాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## అటెన్షన్ ప్లీజ్

### వర్షపు నీటిలో మంచినీటి కుళాయి



**అలకాపురం(పిట్టలవానిపాలెం) :** మండలంలోని అలకాపురం శివారు మండేవారిపాలెం గ్రామంలో మంచినీటి కుళాయి లోతట్టుగా ఉండడంతో కొద్దిపాటి వర్షం కురిసినా చెరువును తలపిస్తుంది. దీంతో ప్రజలు ఇక్కడ నీటిని పట్టుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**స్పందించాల్సిన అధికారి**
**ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ బాషా**
**ఫోన్‌నంబర్ : 9177703898**

# సేంద్రియ సాగు..బాగు..బాగు

- సేంద్రియ ఎరువులపై రైతుల ఆసక్తి
- పంటపొలాలకు పశువుల పేడ తరలింపు
- సాగు పెట్టుబడి తగ్గించుకునే యత్నంలో రైతులు

**పిట్టలవానిపాలెం :**

సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. రసాయనిక ఎరువుల వినియోగం వలన కలిగే అనర్థాలను గుర్తించిన కొందరు రైతులు భూసారం పెంపుపై దృష్టి సారిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలిచ్చే సేంద్రియ ఎరువులనే వాడాలని వ్యవసాయాధికారుల సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు పశువుల పేడ, చెరువుల కుంటల్లోని పూడిక మట్టిని పొలాల్లోకి వేస్తున్నారు. మరికొంతమంది రైతులు పశువుల పేడను ఇతర రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లోని అనేక మంది రైతులు ఈసేంద్రియ విధానంలో సాగుకు సిద్ధమవుతున్నారు. తరచూ రసాయనిక ఎరువులు వాడకం వలన భూసారం తగ్గి పైర్లకు చీడపీడలు సోకి ఉత్పత్తులు తగ్గిపోవడంతో రైతులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.



సేంద్రియ ఎరువు దిబ్బ



ట్రాక్టర్‌లో తరలిస్తున్న సేంద్రియ ఎరువు

## తెగుళ్లకు చెక్...

సేంద్రియ ఎరువులు వాడడం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. పశువుల పేడ, పూడిక మట్టిని వేయడం వలన భూసారం పెరగడమే కాకుండా నాణ్యమైన పంట ఉత్పత్తులు వస్తాయి. అంతేకాక భూమిలో తేమ శాతం ఎక్కువ రోజులు ఉండి పంటలు ఎండిపోకుండా దోహదపడతాయి. సేంద్రియ ఎరువులు వాడిన పంటపొలాల్లో చీడపీడలు, తెగుళ్లు సోకవు. పూడిక మట్టి, పశువుల పేడలో నత్రజని ,భాస్వరం, జింక్, మెగ్నీషియం, ఐరన్, పొటాష్, బోరాన్ లాంటి సూక్ష్మపోషకాలు లభించడంతో పైర్లు ఏపుగా పెరిగి అధిక దిగుబడులు వస్తాయి.

### రాయితీపై అందించాలి



పొలంలో సేంద్రియ ఎరువు వాడినప్పుడే పంట బాగుంటుంది. దిగుబడులు కూడా నాణ్యతగా వస్తాయి. అందువలనే మా పూర్వీకులు ఆచరించిన విధంగా సేంద్రియ ఎరువును వినియోగిస్తున్నాం. ప్రభుత్వం రాయితీపై సేంద్రియ ఎరువును అందించాలి.

– కె. శ్రీనివాసరెడ్డి, రైతు

### పెట్టుబడి తగ్గుతుంది



సేంద్రియ ఎరువు వాడితే పెట్టుబడులు కూడా తగ్గిపోతున్నాయి. రసాయన ఎరువులకు వేలకు వేలు పెట్టుబడులు వెచ్చించినా దిగుబడులు రాకపోవడంతో పాటు పొలం కూడా బీడు బారిపోతుంది.

– మండే విజయ్ కుమార్, అలకాపురం

### ఉత్పత్తులు నాణ్యంగా ఉంటున్నాయి



సేంద్రియ ఎరువు వాడిన పంటల ఉత్పత్తి నాణ్యతగా ఉంటుంది. ప్రభుత్వ పరంగా రైతులకు సలహాలు ఇస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేవారు లేకపోవడంతో ఇబ్బందికరంగా ఉంది.

– కరీముల్లా బేగ్

### సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి



ప్రతి ఒక్క రైతు సేంద్రియ వ్యవసాయంపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రసాయనిక ఎరువులు అధికంగా వినియోగించడం వలన పంటలకు తెగుళ్లు సోకి దిగుబడులు తగ్గిపోతాయి.సేంద్రియ ఎరువులు వినియోగించడం వలన తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడి సాధించవచ్చు.

– ఏవీఎస్ శాస్త్రి, ఏడీఏ బాపట్ల

# కోలాహలంగా నిమజ్జనాలు

**పిట్టలవానిపాలెం:** మండలంలోని అల్లూరు శివారు కుమ్మరిపాలెం, పున్నమ్మపేట, పిట్టలవానిపాలెం శివారు గణేష్‌నగర్ గ్రామాల్లో విఘ్నేశ్వరుడి నిమజ్జన కార్యక్రమం సోమవారం కోలాహలంగా  సాగింది. ఈసందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు జరిపించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ‘జై బోలో గణేష్‌మహరాజ్‌కీ జై’ అంటూ నినాదాలతో హోరెత్తించారు. కనకతప్పెట్లు, బ్యాండు మేళాల నడుమ ఉత్సాహంగా చిందులు వేశారు. అనంతరం ఆయా గ్రామాల శివారులలోని  తెనాలి–నిజాంపట్నం పంట కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బాపట్ల:** వినాయక చవితి వేడుకల్లో భాగంగా సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా గణనాథులను నిమజ్జనానికి తరలించారు. పట్టణంలోని కారుమూడి హనుమంతరావు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద లడ్డును రూ.11వేలకు, కుమ్మరిపాలెం వద్ద వినాయకుడి లడ్డూను రూ.25వేలకు పాడుకున్నారు. అదేవిధంగా పటేల్‌నగర్‌లోని వినాయకుడి నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తువ్వకాలువ వద్ద వినాయకుడి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాలను సూర్యలంక సముద్రతీరంలో నిమజ్జనం చేశారు.



నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

### గణపతికి విశేష పూజలు

**కర్లపాలెం:** గణపతి ఉత్సవాల్లో భాగంగా నాలుగోరోజు సోమవారం పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పూజలు జరిగాయి. ఆయా గ్రామాల్లోని దంపతులు స్వామివారి పూజల్లో పాల్గొని పలు రకాలైన పండ్లు, పూలు సమర్పించి పత్రులతో విశేష పూజలు చేశారు. చలిమిడి, వడపప్పు,ఉండ్రాళ్లు, అటుకులు, పులిహోర,నైవేద్యాలను స్వామి వారికి నివేదించారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. మండలంలోని పెదపులుగువారిపాలెం, తమ్మలపల్లి, పెదగొల్లపాలెం,గణపవరం, దమ్మనవారిపాలెం గ్రామాల్లో గణపతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

## పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రత్యేక చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రశాంతి

**కర్లపాలెం:** గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జొన్నకూటి ప్రశాంతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వీధులలో నిలుస్తున్న వర్షం నీటిని తొలగించాలని ఆదేశించారు. అన్ని పంచాయతీలలో దోమలను నివారించేందుకు ఫాగింగ్ చేయించాలని చెప్పారు. స్వచ్ఛ భారత్ పథకంలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం నూరుశాతం పూర్తయ్యేందుకు కార్యదర్శులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శరత్‌బాబు, సూపరింటెండెంట్ రజని, కార్యదర్శులు సుబ్బారావు, పద్మావతి, విజయసారథి, రవికృష్ణ, మాణిక్యమ్మ, సువర్చల పాల్గొన్నారు.

## ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు



గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న పశువుల వైద్యాధికారి టి.రామకృష్ణప్రసాద్

**బాపట్ల:** పశువులకు సంభవించే వైరస్ వ్యాధుల్లో గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమని పశువుల వైద్యాధికారి డాక్టరు టి.రామకృష్ణప్రసాద్ సోమవారం తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను చేసేందుకు అవకాశం కల్పించిందని డాక్టరు టి.రామకృష్ణప్రసాద్ పేర్కొన్నారు. పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ గాలికుంటు వ్యాధి టీకాలను సెప్టెంబరు 25వతేదీ వరకు ఉచితంగా వేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

## బక్రీద్‌కు జంతువధ చేస్తే జరిమానా

**బాపట్ల టౌన్:** ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం, పశుసంరక్షణ చట్టం 1977 ప్రకారం జంతువధ చేస్తే రూ.1000 జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు సోమవారం తెలిపారు. సెప్టెంబరు 2వ తేదీన బక్రీదు సందర్భంగా ఆవులను, దూడలను, పశువులను సామూహికంగా వధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కసాయి పనివారు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.


## కూలీల వేతనం త్వరగా చెల్లించాలి

**కర్లపాలెం:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు వేతనం త్వరగా చెల్లించాలని ఎంపీడీవో జొన్నకూటి ప్రశాంతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు ఏడు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. ఉపాధి హామీ పనులు నాణ్యతగా చేయించాలని పనికి వచ్చిన వారికే మస్టర్ నమోదు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీవో సుబ్బరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు కమలాకర్, వెంకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## భవిష్యం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

**వృషభం:** పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



**మిథునం:** అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

**కర్కాటకం:** శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

**సింహం:** వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

**కన్య:** కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

**తుల:** వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

**ధనుస్సు:** ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

**మకరం:** కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

**కుంభం:** అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

**మీనం:** కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

## తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

**గదుల వివరాలు:**

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

**సేవలు**

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

## జీజీహెచ్ వైద్యసేవలు



10 వ నంబరు గది – నరముల జబ్బులు
15 వ నంబరు గది – జీర్ణకోశ వ్యాధులు
20 వ నంబరు గది – న్యూరోసర్జరీ
26 వ నంబరు గది – ప్లాస్టిక్ సర్జరీ
24 వ నంబరు గది – రక్తపరీక్షలు
4 వ నంబరు గది – ఎక్సరే పరీక్షలు
12 వ నంబరు గది – అల్ట్రాసౌండ్ పరీక్షలు
2 వ నంబరు గది – ఓపీ (ఉదయం 8 – 11.30 గంటల వరకు)

మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

## దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు.
- 3 గంటలకు దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ
- 4 గంటలకు ఖడ్గమాల పూజ
- ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం
- 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ
- 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం
- 9 గంటలకు లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం
- 11 గంటలకు సౌభాగ్యప్రదాయినీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 4 గంటలకు స్వర్ణపుష్పార్చన
- 6 గంటలకు పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

– ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమం)

## ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6.00గంటలు .సీట్లు 17 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు. సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు.సీట్లు 34 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు. సీట్లు 38 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలు .సీట్లు 33 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలు. సీట్లు 42 ఖాళీ.
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలు.సీట్లు 28 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలు.సీట్లు 33 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలు.సీట్లు 21 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 34 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 30 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 10.15 గంటలు. సీట్లు 34 ఖాళీ.

–పాతగుంటూరు

## విమాన వేళలు

**గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు**

| | | |
|---|---|---|
| **న్యూఢిల్లీకి** | | |
| ఎయిరిండియా | 09.05 | ప్రతిరోజు |
| ఎయిరిండియా | 17.20 | ప్రతిరోజు |
| ఎయిరిండియా | 20.40 | ప్రతిరోజు |
| **హైదరాబాద్‌కు** | | |
| స్పైస్‌జెట్ | 09.35 | ప్రతిరోజు |
| ఎయిరిండియా | 12.10 | బుధవారం మాత్రమే |
| స్పైస్‌జెట్ | 14.40 | బుధవారం మినహా |
| ఎయిరిండియా | 17.20 | ప్రతిరోజు |
| స్పైస్‌జెట్ | 17.35 | ప్రతిరోజు |
| ట్రూజెట్ | 21.55 | ప్రతిరోజు |
| **బెంగళూరుకు** | | |
| స్పైస్‌జెట్ | 07.45 | ప్రతిరోజు |
| స్పైస్‌జెట్ | 14.00 | మంగళవారం మినహా |
| స్పైస్‌జెట్ | 20.10 | ప్రతిరోజు |
| ఎయిరిండియా | 08.25 | గురు, శుక్ర, శని, ఆది |
| **చెన్నైకు** | | |
| ట్రూజెట్ | 07.55 | ప్రతిరోజు |
| స్పైస్‌జెట్ | 15.20 | ప్రతిరోజు |
| స్పైస్‌జెట్ | 14.00 | మంగళవారం మాత్రమే |
| **విశాఖపట్నానికి** | | |
| ఎయిరిండియా | 12.30 | బుధవారం మినహా |
| ఎయిరిండియా | 15.35 | బుధవారం మాత్రమే |
| ఎయిరిండియా | 18.40 | గురు, శుక్ర, శని, ఆది |
| **తిరుపతికి** | | |
| ఎయిరిండియా | 15.30 | బుధవారం మినహా అన్ని రోజులు |

## సాగర్ నీటిమట్టం వివరాలు

**విజయపురిసౌత్:** నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 500 అడుగుల వద్ద ఉంది. ఇది 115.3100 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 324, లాసెస్‌కు 147 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. మొత్తం ఔట్‌ఫ్లో 471 క్యూసెక్కులు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి నీటి చేరిక పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం 783.50 అడుగులు ఉంది. ఇది 21.7473 టీఎంసీలకు సమానం.

## సాగునీటి సమాచారం

**దుగ్గిరాల :** కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద సోమవారం 4,513 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 1,855 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్ కాల్వకు 613, తూర్పు కాల్వకు 455, పశ్చిమ కాల్వకు 124, నిజాంపట్నం కాలువకు 224, హై లెవల్ చానల్‌కు 200 క్యూసెక్కుల విడుదల చేశారు.

## నిమ్మకాయల ధరలు

**తెనాలి టౌన్ :** తెనాలి మార్కెట్‌లో సోమవారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.1500, గరిష్ట ధర రూ.2000, మోడల్ ధర రూ.1,750 పలికింది.

**రాయపూడి మార్కెట్‌లో**

**తుళ్ళూరు:** రాయపూడి నిమ్మ మార్కెట్ లో సోమవారం రైతులు విక్రయించిన నిమ్మకాయల ధరల వివరాలు ఇలా ఉన్నాయి. 50 కేజీల టిక్కీ ఫచ్చి నిమ్మ కాయల ధర రూ. 600 నుంచి రూ.800 వరకు పలికింది. పండు నిమ్మకాయల ధర రూ.400 నుంచి రూ.500 వరకు పలికినట్లు వ్యాపారులు తెలిపారు.

## కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| టమాట | 44 | దోస | 10 |
| వంకాయ | 28 | సొర | 15 |
| బెండ | 12 | పొట్ల | 15 |
| మిర్చి | 25 | పెద్ద చిక్కుళ్ళు | 33 |
| కాకర | 16 | చామ | 28 |
| బీర | 17 | బీట్‌రూట్ | 26 |
| క్యాబేజి | 18 | కీర | 20 |
| క్యారెట్ | 54 | ఫ్రెంచిబీన్స్ | 58 |
| దొండ | 23 | క్యాప్సికం | 42 |
| బంగాళదుంప | 16 | అల్లం | 70 |
| ఉల్లిపాయలు | 24 | | |
| గోరుచిక్కుళ్లు | 26 | | |

కొరిటెపాడు(గుంటూరు)

## చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర : 94, 102, 113
చికెన్ విత్ స్కిన్ : 182
చికెన్ స్కిన్‌లెస్ : 192

## కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

## వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

### గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
32.8°/24.8°

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 35.2 | 26.6 |
| కోల్‌కతా | 32.2 | 26.4 |
| బెంగళూరు | 26.2 | 20.5 |
| ముంబై | 28.7 | 24.2 |
| చెన్నై | 31.8 | 27.6 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/ కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/ కనిష్ట |
|---|---|---|---|
| ఒంగోలు | 34.0/26.8 | నల్లగొండ | 30.0/25.4 |
| అనంతపురం | 33.0/24.2 | ఆదిలాబాద్ | 30.0/22.1 |
| గుంటూరు | 32.8/24.8 | ఏలూరు | 29.7/25.6 |
| నెల్లూరు | 32.6/25.6 | తాడేపల్లిగూడెం | 29.7/25.6 |
| చిత్తూరు | 32.5/26.5 | ఖమ్మం | 29.2/21.4 |
| తిరుపతి | 32.5/26.5 | కరీంనగర్ | 29.1/26.0 |
| కడప | 31.2/25.5 | నిజామాబాద్ | 28.9/24.0 |
| వరంగల్ | 30.7/24.5 | కాకినాడ | 28.1/26.0 |
| శ్రీకాకుళం | 30.6/25.5 | హైదరాబాద్ | 27.1/22.3 |
| విజయనగరం | 30.6/25.5 | రంగారెడ్డి | 27.1/22.3 |
| విజయవాడ | 30.3/25.2 | విశాఖపట్నం | 27.0/24.0 |
| మహబూబ్‌నగర్ | 30.3/23.7 | రాజమండ్రి | 26.7/25.6 |
| కర్నూలు | 30.2/23.4 | మెదక్ | 26.6/21.3 |

## బుల్లితెర

W

**సాక్షి SAKSHI TV**


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



**మూవీస్ నౌ**
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



**హెచ్‌బీవో**
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2




**స్టార్ గోల్డ్**
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



**మా మూవీస్**
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



**జీ క్లాసిక్**
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

# వ్యవసాయ విద్యార్థుల పోటా పోటీ ర్యాలీలు

- జీవో 64 రద్దు చేయాలని ఒకరు, అమలు చేయాలంటూ మరొక వర్గం నినాదాలు
- కలెక్టర్‌కు వినతిపత్రాల సమర్పణ

గుంటూరు వెస్ట్ :

వ్యవసాయ విద్యను అభ్యసించిన విద్యార్థులు రెండుగా చీలిపోయి పరస్పరం ఆరోపణలతోపాటు, ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 64ను ఒకరు సమర్థిస్తే మరో వర్గం వారు తిరస్కరిస్తున్నారు.

దీంతో ఇరు వర్గాలు సోమవారం నగరంలో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం జెడ్పీలోని కలెక్టర్ గ్రీవెన్స్‌లో వినతిపత్రాలు సమర్పించారు. ఇరు వర్గాల అభ్యర్థనలు విన్న కలెక్టర్ కోన శశిధర్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇరు వర్గాల అభిప్రాయాలిలా ఉన్నాయి.



జీవో 64 అమలు చేయాలని ధర్నా చేస్తున్న ఇతర రాష్ట్రాల్లో వ్యవసాయ విద్యనభ్యసించిన విద్యార్థులు

## కష్టపడి ఇతర రాష్ట్రాల్లో చదువుకున్నాం..

అందరిలాగే మేం కూడా ఇంటర్ వరకు రాష్ట్రంలోనే చదివాం. బీఎస్సీ అగ్రికల్చర్ సీట్లు తక్కువగా ఉండడంవల్ల ఇతర రాష్ట్రాల్లో తల్లిదండ్రులకు దూరంగా ఉండి నాలుగేళ్ళు కష్టపడి చదువుకున్నాం. ఇప్పుడు మా డిగ్రీలు చెల్లవని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సబబు కాదు. ప్రభుత్వ ఉద్యోగం, పదోన్నతులు పొందేందుకు విశ్వవిద్యాలయాలకు ఐసీఏఆర్ అక్రిడేషన్ అవసరం లేదని సాక్షాత్తూ ఐసీఏఆర్ స్పష్టం చేసింది. అందుకని ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 64ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మా డిగ్రీలపై ఎప్పుడైనా విచారించుకోవచ్చు. తప్పు చేస్తే ఎటువంటి శిక్షలకైనా సిద్ధం.

– ఏపీ వ్యవసాయ విద్యార్థుల సంఘం నాయకులు, విద్యార్థులు



జీవో 64ను వ్యతిరేకిస్తూ ధర్నా చేస్తున్న రాష్ట్రంలో వ్యవసాయ విద్యనభ్యసించిన విద్యార్థులు

## రాష్ట్ర విద్యార్థులకు గొడ్డలిపెట్టు..

ఇతర రాష్ట్రాల్లో అడ్డగోలుగా పట్టాలు పొందిన వారితో మమ్మల్ని పోల్చడం దారుణం. దేశానికి అన్నం పెడుతున్న రైతులు తప్పుడు డిగ్రీలతో ఉద్యోగాలు పొందేవారితో నష్టపోకూడదు. జీవో 64 ను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఎంసెట్‌లో పోటీపడి ర్యాంకుల ద్వారా సీటు సాధించి కఠోర శ్రమతో బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ సాధించిన వారితో ఇతర రాష్ట్రాల్లో డిగ్రీలు పొందే వారిని పోల్చడం అన్యాయం. దాదాపు 25 రోజులుగా మేము నిరసనలు తెలుపుతున్నాం. అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి మా న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతున్నాం.

– ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం పట్టభద్రులు, విద్యార్థులు

## బాపట్లలో కొవ్వొత్తులతో ర్యాలీ

**బాపట్ల :** నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన జీవో 64ను వెంటనే రద్దు చేయకపోతే ఏళ్ల తరబడి చదువుకున్న తమ జీవితాలు అంధకారంగా మారుతాయని వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీవో 64ను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 20వ రోజుకు చేరాయి. దీన్ని పురస్కరించుకుని రాత్రి వేళ విద్యార్థులు వెలిగించిన కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ కళాశాల నుంచి జీబీసీ రోడ్డు మీదుగా పాత బస్టాండు వరకు ప్రదర్శన చేపట్టారు. వ్యవసాయ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వ తీరును ఎండగట్టారు. 20 రోజులుగా తరగతులను బహిష్కరించి వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు.



కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వ్యవసాయ విద్యార్థులు

## కాల్వలో పడి యువకుడి దుర్మరణం

### చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తూ నీటిలో గల్లంతు

**నగరం (రేపల్లె) :** చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ కాల్వలో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం ఈదుపల్లి శివారు ప్రాంతంలో జరిగింది. అడవులదీవి ఎస్ఐ లక్ష్మీనారాయణరెడ్డి సమాచారం మేరకు ఈదుపల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల మనోజ్‌కుమార్ (25) ఆదివారం సాయంత్రం చేపలు పట్టుకునేందుకు రేపల్లె ప్రధాన మురుగు కాల్వ న్యూకోర్స్‌కు వెళ్లాడు. గేలంతో చేపలు పడుతున్న సమయంలో కాలుజారి కాల్వలో పడ్డాడు. కాల్వలో నీటి ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయాడు. విషయం తెలుసుకున్న స్థానికులు, బంధువులు గజ ఈతగాళ్ల సహాయంతో కాల్వలో గాలించగా నిజాంపట్నం మండలం అచ్యుతపురంలో మనోజ్‌కుమార్ మృతదేహం లభ్యమైంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సోమవారం పోలీసులు రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మనోజ్‌కుమార్‌కు రెండేళ్ల క్రితమే వివాహమైంది. నాలుగు నెలల వయసున్న బాబు ఉన్నాడు. మృతదేహం వద్ద భార్య రాగేలు విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.



మనోజ్‌కుమార్ మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

## రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

**వినుకొండ టౌన్ :** రైలు కిందపడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం వెలుగుచూసింది. ఈ ఘటనలో నూజెండ్ల మండలం పువ్వాడ గ్రామానికి చెందిన యడ్లపల్లి ఏసుబాబు (19) మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన యువతితో ఏసుబాబు అసభ్యకరంగా ప్రవర్తించడంతో వారు ఇంటి వద్ద ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో ఏసుబాబు మండలంలోని చీకటీగలపాలెం గ్రామం సమీపంలోని వృద్ధాశ్రమం వద్ద రైలు పట్టాలపై శవమై కనిపించాడు. పట్టాలకు అడ్డంగా పడుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. శరీరం నుంచి తల వేరై దాదాపు 20 అడుగుల దూరంలో పడింది. ఒక చేయి, రెండు కాళ్ళు తెగిపోయాయి. బంధువులు ఆదివారం మధ్యాహ్నం నుంచి ఏసుబాబు కోసం వెతుకుతున్నా ఆచూకీ తెలియలేదు, సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఏసుబాబు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీస్ ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ ఘటనా స్థలాన్ని సందర్శించి మృతుడి ఫోన్ ఆధారంగా తల్లితండ్రులు మోహాను, రూతులకు సమాచారం అందించారు. దీంతో తల్లితండ్రులు, బంధువులు ఆసుపత్రి వద్ద యేసుబాబు మృతదేహాన్ని చూసి బావురుమన్నారు. ఇంటివద్ద జరిగిన వివాదం నేపథ్యంలో గొడవలు జరుగుతాయనే భయాందోళనతో మృతి చెంది ఉంటాడని వారు భావిస్తున్నారు.



యేసుబాబు (ఫైల్)

## కుటుంబ కలహాల నేపథ్యంలో రైతు ఆత్మహత్య

**కందులవారిపాలెం (సత్తెనపల్లి) :** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ రైతు బలవన్మరణం చెందిన ఘటన సత్తెనపల్లి మండలం కందులవారిపాలెం గ్రామంలో సోమవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బూతుకూరి నాగిరెడ్డి (63) భార్య జయమ్మ రెండు రోజుల క్రితం పుట్టింటికి వెళ్ళింది. మేనల్లుడు శ్రీనివాసరెడ్డితో గొడవపడి ఆమె వెళ్ళిపోవడంతో నాగిరెడ్డి ఫోన్ చేయగా తరువాత వస్తానని చెప్పింది. దీంతో మనస్తాపానికి గురైన నాగిరెడ్డి సత్తెనపల్లిలో పురుగుల మందు డబ్బా కొనుగోలు చేసి ధూళిపాళ్ళ అడ్డరోడ్డు సమీపంలోని పంట పొలం వద్ద పురుగు మందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీనిపై కుటుంబ సభ్యులు సత్తెనపల్లి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, మృతుడి భార్య జయమ్మకు సమాచారం పంపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గేదె పొడవడంతో వ్యక్తి దుర్మరణం

**రొంపిచర్ల (నరసరావుపేట) :** గేదె పొడవడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అన్నవరం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పల్లవ ఏసుదాసు (56) వ్యవసాయ పనులు చేస్తుంటాడు. అతను తన గేదెకు సోమవారం ఉదయం మేత వేస్తున్నాడు. ఈ క్రమంలో కింద పడిపోయిన ఏసుదాసును గేదె పొడిచింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్యతోపాటు ఇరువురు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఐకేపీ సిబ్బంది అతని కుటుంబానికి చంద్రన్న బీమా కింద కింద మట్టిఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ పచ్చవ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## లాటరీలో కారు వచ్చిందంటూ ఫోన్లు!

- డబ్బు బ్యాంక్ ఖాతాలో జమ చేయాలంటున్న కేటుగాళ్లు
- నమ్మి డబ్బులు జమ చేస్తూ మోసపోతున్న అమాయకులు

**నాదెండ్ల (చిలకలూరిపేట) :** అమాయకులను కొందరు కేటుగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వలస కార్మికుడు తోట కేశవరావు గణపవరంలోని ఓ స్పిన్నింగ్ మిల్లులో కార్మికుడిగా పని చేస్తుంటాడు. అయితే అతను ఆరు నెలల కిందట బాడీ మసాజ్ మెషిన్‌ను ఆన్‌లైన్‌లో రూ.1,500 చెల్లించి కొనుగోలు చేశాడు.

అప్పట్లో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత వివరాలు, ఫోన్ నెంబరు నమోదు చేశాడు. కాగా, గడిచిన నాలుగు రోజులుగా ఓ వ్యక్తి ఫోన్ చేసి లాటరీలో మీకు రూ.12.80 లక్షలు విలువచేసే టాటా సఫారీ కారు వచ్చిందని, కారు కావాలంటే రూ.25,800 బ్యాంకులో చెల్లించాలంటూ చెప్పాడు. ఇందుకుగాను అకౌంట్ నెంబరు 20159020233, ఐఎఫ్‌సీ కోడ్‌తో సహా మెసేజ్ పంపాడు. కారు అవసరం లేదంటూ రూ.12,800 చెల్లిస్తే అకౌంట్ నెంబరుకు నగదు పంపుతామంటూ నాలుగు రోజులుగా వరుసగా ఫోన్లు చేస్తున్నాడు. అయితే సదరు వ్యక్తి చెప్పిన మొత్తం చెల్లించేందుకు సిద్ధపడ్డ కేశవరావు.. ఎందుకైనా మంచిదనుకుని తన స్నేహితులను విచారించాడు.



ఫోన్‌లో మెసేజ్ చూపుతున్న కేశవరావు

వారు ఫోన్ చేసి ప్రశ్నించగా పొంతన లేని మాటలు చెప్పటంతో ఇదంతా మోసమని గ్రహించారు. దీనిపై నాదెండ్ల ఎస్సై కె.చంద్రశేఖర్‌ను వివరణ కోరగా, తరచూ ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తున్నాయనే ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఎవరైనా ఫోన్ చేసి బ్యాంక్ ఖాతా వివరాలు అడిగినా, ఏటీఎం పాస్‌వర్డ్ అడిగినా చెప్పవద్దని సూచించారు.

## రేషన్ బియ్యం పట్టివేత

### ఆటోలో తరలిస్తుండగా అడ్డుకున్న స్థానికులు



**చెరుకుపల్లి (రేపల్లె) :** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్థానికులు పట్టుకుని అధికారులకు అప్పజెప్పిన ఘటన మండలంలోని రాంభొట్లపాలెంలో చోటు చేసుకుంది. ఏఎస్‌వో తెనాలి పి. యలమందరావు వివరాల ప్రకారం రాంభొట్లపాలెం చౌకధర డిపో నుంచి 7.50 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని అక్రమంగా సోమవారం ఉదయం ఆటోలో తరలిస్తున్నారు. గమనించిన స్థానికులు వెంటనే రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను అడ్డుకుని స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి సమాచారం అందించారు. దీంతో ఏఎస్‌వో యలమందయ్య, డీటీ సుందరమ్మ షాపు వద్దకు వెళ్ళి తనిఖీలు నిర్వహించగా 14 క్వింటాళ్ళు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వాహనాన్ని సీజ్ చేసి, షాపు యజమానిపై నివేదికను తయారుచేసి జాయింట్ కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఏఎస్‌వో తెలిపారు. సోదాల్లో ఇన్‌చార్జ్ ఆర్ఐ కె.శామ్యూల్, వీఆర్వో సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

# పాముకాటుకు అప్రమత్తతే శ్రీరామరక్ష

*వర్షాకాలం వస్తే వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతుంది. రైతులు, రైతు కూలీలు పొలం పనుల్లో నిమగ్నమవుతారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ముమ్మరంగా వ్యవసాయ పనులు జరిగే ఈ సీజన్ రైతులకు, రైతుకూలీలకు ప్రాణాపాయంగా కూడా పరిణమిస్తోంది. ఎందుకంటే ఈ కాలంలోనే ఎక్కువగా పొలాల్లో పాముకాట్లకు గురై మరణాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాముకాటుకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'సాక్షి' అందిస్తున్న కథనం.*



**తెనాలి :**

➡ తెనాలి డివిజను రేపల్లె శివారులో ఈనెల 21న వరినాట్లు వేస్తున్న యార్లగడ్డ కుమారి (57) పాము కాటుకు గురైంది. తోటి కూలీలు ఆటోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

➡ అదే రోజున గుంటూరు జిల్లా బొల్లాపల్లి మండలం పేరూరుపాడులో పొలం పనుల్లో ఉన్న పోకా బ్రహ్మయ్య (27) పాముకాటు వేయడంతో స్పృహ తప్పి పడిపోయాడు. వైద్యశాలకు తరలిస్తుండగానే మార్గమధ్యంలో కన్నుమూశాడు.

➡ 24వ తేదీన గుంటూరు జిలా పెదకూరపాడు మండలం పీసపాడుకు చెందిన వ్యవసాయ కూలి గొర్రెపాటి బ్రహ్మయ్య (30) సాయంత్రం పొలంనుంచి తిరిగొస్తుండగా, పాము కరిచింది. సత్తెనపల్లి వైద్యశాలకు తీసుకువెళుతుండగానే చనిపోయాడు. ప్రాణాలను బలితీసుకుంటున్న విషాదాలకు ఈ ఉదంతాలే నిదర్శనం.

## ఏటా 50 వేల మంది మరణిస్తున్నారు

ప్రపంచవ్యాప్తంగా ఏటా 50 లక్షల మంది పాముకాటుకు లోనవుతున్నట్టు సమాచారం. మనదేశంలో రెండు లక్షల మందికి పాముకాటుకు గురవుతూ వీరిలో 50 వేలమంది మరణిస్తున్నట్టు అధికారిక అంచనా. కేవలం ఒక ఐర్లాండ్ దేశంలో మినహా ప్రపంచమంతా పాముల సంచారం ఉంది. అన్ని ప్రాంతాల్లో కలిపి 3 వేల జాతుల పాములున్నాయి. మనదేశంలో 250 జాతులుంటే అందులో 52 విషసర్పాలుగా తేల్చారు. విదేశాలతో పోల్చుకుంటే పాముకాటు మరణాలు మనదేశంలోనే అధికం.

## వర్షాలతో ఆరంభమయ్యే పాముల బెడద

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ సీజనులో పాముల బెడద కూడా హెచ్చుగా ఉంటుంది. రెండోపంట తర్వాత రైతులు పెద్దగా పొలం వెళ్లరు. వేసవిలో ఖాళీగా ఉండే పంట భూములను పాములు ఆవాసం చేసుకుంటాయి. ఎలుకలు, కప్పలను ఆహారంగా తీసుకుంటాయి. వర్షాకాలంలో వరినాట్లు, ఇతర వ్యవసాయ పనులతో పాటు పంటకు నీరు పెట్టేందుకు రాత్రి వేళల్లో పొలం వెళుతుండే రైతులు, రైతుకూలీలకు పాములు ప్రాణసంకటంగా పరిణమిస్తాయి. జూన్ నుంచి సెప్టెంబరు వరకు పాములు, ఇతర విషపురుగుల బెడద తప్పనిసరిగా ఉంటుంది.

## ఇళ్ల చుట్టూ పరిశుభ్రత అవసరం...

ఇళ్ల చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తాచెదారం, ముళ్ల పొదలు ఉంటే పాములకు నిలయాలని గుర్తుంచుకోవాలి. గోడల పక్కన మరుగు ఉండకూడదు. అలావుంటే అక్కడా పాములు చేరతాయి. కట్టెలు, బాదులు గోడలకు చేరేసివుంటే వాటిపైనుంచి పాములు ఇళ్లలోకి చేరే అవకాశం ఉంటుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వెలుతురూ సక్రమంగా ఉండేలా చూడాలి. ఇళ్ల ఆవరణల్లో ఉండే పశువుల కొట్టాల్లోనూ మదుగులు లేకుండా చూడాలి.

## పాముకాటు లక్షణాలు...

పాముకాటు సంభవించినపుడు నోటివెంట నురుగు రావడం, చూపు రెండు దృశ్యాలుగా కనిపించడం, తలనొప్పి, తలతిరుగుడు వంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ప్రీ పెరాల్టిక్, పెరాల్టిక్ లక్షణాలుగా విభజిస్తారు. ఈ లక్షణాలు కనిపిస్తే రోగికి యాంటీవెనమ్ డోస్ ఇవ్వాలి. మొదట పది వైల్స్ యాంటీవెనమ్, ఆరుగంటల తర్వాత మరో పది వైల్స్ డోసు ఇవ్వాలి. ఆ తర్వాత కూడా రోగి ఆరోగ్య పరిస్థితి బాగులేకుంటే చివరి డోసుగా 5–10 వైల్స్ యాంటీవెనమ్ ఇవ్వాలి.

## ప్రాథమిక జాగ్రత్తలు...

➡ ప్రాథమిక చర్యగా పాము కాటువేసిన భాగాన్ని నీటితో కడగకూడదు. కరిచిన చోట చర్మంపై పాము విషం, అది ప్రమాదకరమా? కాదా? అనేది తెలుసుకునేందుకు ఉపకరిస్తుంది. పాము కరిచినచోట గట్టిగా బ్యాండేజి కట్టాలి. ఆ భాగానికి పైన, దిగువన కూడా మరింత గట్టిగా బ్యాండేజీ చుట్టాలి. బాధితుడిని పరుగెత్తించడం వంటివి చేయరాదు. వెంటనే చికిత్స కోసం దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

➡ పాముకాటు బాధితులకు చికిత్స చేయటంలో కరిచిన పాము విషపూరితమా? కాదా? అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం. చాలా సందర్భాల్లో ఇది సాధ్యం కాకపోవచ్చు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

➡ వర్షాకాలంలో పంటపొలాల్లో, ఇళ్ల వద్ద పాములు సంచరిస్తుంటాయి. వాటి ఉనికికి ప్రమాదమనుకున్నపుడు కాటు వేస్తాయి. అందుకోసం మన జాగ్రత్తలో మనం ఉండాలి.

➡ పొలాల గట్లపై వెళ్లేటపుడు కర్ర చప్పుడు చేస్తూ నడవడం మంచిది. కిర్రుచెప్పులు మరీ మంచిది.

➡ ముఖ్యంగా రాత్రివేళల్లో మోటారు వేయడానికో, నీరు పెట్టడానికో వెళ్లేటప్పుడు విధిగా టార్చిలైటు, చెప్పులతో వెళ్లాలి.

➡ గడ్డివామిలోంచి గడ్డి దూసేటప్పుడు, అక్కడ దుంగలు, కట్టెలు కదిలించినపుడు జాగ్రత్తగా ఉండాలి.

➡ పాముకాటు కన్నా షాక్‌తోనే చాలామంది గుండెపోటు తెచ్చుకుంటారు. దీనికితోడు ఇంట్లో వారు, ఇరుగుపొరుగు వారు ధైర్యం చెప్పకుండా ఏడుపులు పెడబొబ్బలు మొదలుపెడితే బాధితుడి పరిస్థితి మరింత ఆదోళనకరంగా తయారవుతుంది.

➡ ఆకుపసరులతో నాటువైద్యం చేయించకూడదు.

➡ మంత్రాలు, మూఢనమ్మకాలకు పోతే అసలుకే మోసం.

### పాములు...విషప్రభావం...

పాముల్లో చాలావాటికి విషం ఉండదు. తాచు, కట్లపాము వంటి 15 శాతం ప్రమాదకరమైన సర్ప జాతులతోనే ప్రాణాపాయం ఉంటుంది. సాధారణంగా 50 శాతం పాముకాట్లు విషం, ప్రమాదం లేని మామూలు గాయాలే. సాధారణ చికిత్స తీసుకుంటే నయమవుతాయి.

**కట్లపాము :** ఇది కాటేసిన క్షణాల్లోనే విషం రక్తకణాల్లో కలుస్తుంది. వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలి.

**నాగుపాము :** దేశంలోని విషపూరిత పాముల్లో ఒకటి. ఇది కాటేసిన 15 నిముషాల్లోనే శరీరంలోకి విషం ఎక్కుతుంది.

**రక్తపింజర :** ఇది కాటేసిన రెండు గంటల తర్వాత విషం ఎక్కుతుంది.

**జెర్రిపోతు :** ఇది కాటేసినా విషం ఉండదు. కాటు వేసిన చోట సాధారణ చికిత్స చేయించడం మంచిది.

### మందులు పుష్కలం



పాముకాటుకు గురైన వారు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో పాముకాటు మందులు అందుబాటులో ఉన్నాయి. పాముకాటు జరిగితే వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అవసరమైన చికిత్స చేయించాలి. నాటువైద్యంతో ఎలాంటి ప్రయోజనం లేదు. నిర్లక్ష్యం చేసినా, మంత్రాలకు వెళ్లినా ప్రాణాపాయం.

– డాక్టర్ సనత్‌కుమారి. సూపరింటెండెంట్, తెనాలి జిల్లా వైద్యశాల

# కేంద్ర మంత్రి జోక్యంతో హజ్ వీసా

**సాక్షి, అమరావతి :** హజ్ యాత్ర కోసం వెళ్లాల్సిన ఓ వ్యక్తి పాస్‌పోర్టు పోగొట్టుకోగా, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ సహాయం అందించి తిరిగి పాస్‌పోర్టు ఇప్పించారని హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ హుస్సేన్ తెలిపారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లికి చెందిన అబ్దుల్ ఖయ్యూం గోలి సోడా షాప్ నిర్వహించుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈ నెల 19వ తేదీ రాత్రి విమానంలో హైదరాబాద్ నుంచి ఖయ్యూం అతని భార్య షేక్ ఫాతిమూన్‌తో కలిసి హజ్ యాత్రకు వెళ్లాల్సి వుంది. అయితే ఇమిగ్రేషన్ చెక్ అయిన తరువాత హజ్ టెర్మినల్‌లో అతని బ్యాగ్ పోయింది. వేరే యాత్రికుడు తీసుకొని విమానం ఎక్కాడు. అందులో పాస్‌పోర్ట్ ఉండడం వల్ల ఖయ్యూం అతని భార్య యాత్ర రద్దు అయింది. ఏపీ స్టేట్ హజ్ కమిటీ చొరవతో ఖయ్యూంకు మళ్లీ పాస్‌పోర్ట్ ఇప్పించి హజ్ యాత్రకు పంపడానికి కృషి చేసింది. అయితే సౌదీ ఎంబసీ వీసాలు ఇవ్వడం బంద్ కావడంతో సెంట్రల్ హజ్ కమిటీ ఖయ్యూంకు వీసా మళ్లీ ఇప్పించడం సాధ్యం కాదని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఏపీ హజ్ కమిటీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను ఆశ్రయించింది. కేంద్ర మంత్రి జోక్యం చేసుకోవడంతో సౌదీ ఎంబసీ ఖయ్యూంకు వీసా జారీ చేసింది. సెంట్రల్ హజ్ కమిటీ ఈ నెల 26వ తేదీన ముంబయి నుంచి జిద్దా వెళ్లే విమానంలో ఖయ్యూం దంపతులను హజ్ యాత్రకు పంపింది.

# ఆత్మహత్యలకు పాల్పడవద్దు



మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

- సెప్టెంబర్ 17లోగా ప్రభుత్వం దిగిరాకపోతే సచివాలయం ముట్టడిస్తాం
- అగ్రిగోల్డ్ బాధితులకు అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల విజ్ఞప్తి

**గాంధీనగర్(విజయవాడ) :** అగ్రిగోల్డ్ బాధితులకు భరోసా కల్పించేందుకే చైతన్యయాత్ర చేపట్టినట్టు అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకున్న వారికి ప్రభుత్వం ప్రకటించిన రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా తక్షణమే అందజేయాలన్నారు. పటిష్టమైన చట్టం తీసుకువచ్చి అగ్రిగోల్డ్ వంటి కుంభకోణాలు జరగకుండా చూస్తామంటూ చంద్రబాబు ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. సంస్థ ఆస్తులను వేలం వేసి వచ్చిన సొమ్మును బాధితులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. సంస్థకు రూ.29 వేల కోట్ల విలువైన ఆస్తులున్నాయని చెప్పే యాజమాన్యం కానీ, ప్రభుత్వం కానీ ఎటాచ్ చేసిన ఆస్తుల వేలానికి ముందుకు రావడం లేదన్నారు. కోర్టుల్లో వేలం ప్రక్రియను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13లక్షల మంది బాధితులకు రూ.1180 కోట్లు చెల్లించాలని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని ప్రకటించారు. శ్రీకాకుళంలో ప్రారంభమైన చైతన్యయాత్ర అనంతపురం జిల్లాలో సెప్టెంబర్ 17న ముగుస్తుందన్నారు. ఈలోగా ప్రభుత్వం బాధితులను ఆదుకోకపోతే జాతీయ రహదారులు దిగ్బంధనం ,చేస్తామని, సచివాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. మీట్‌ది ప్రెస్ కార్యక్రమంలో ఏజేయూ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు, విశాలాంధ్ర ఎడిటర్ ముత్యాల ప్రసాద్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు కె.జయరాజ్, షేక్ బాబు పాల్గొన్నారు.

# సీఎంఓహెచ్ గోపీనాయక్‌పై సస్పెన్షన్ వేటు



- వెంటాడిన పాత తప్పులు
- పీఆర్సీ మంజూరులో అక్రమాలే కారణం
- సరెండర్ చేసిన అధికారులు
- ఏఎంహెచ్ఓ–2కు ఇన్‌చార్జి

**విజయవాడ సెంట్రల్ :** నగర పాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఎం.గోపీనాయక్‌ను సస్పెండ్ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు జిల్లాలో డీఎంఅండ్‌హెచ్‌ఓగా 2010లో గోపీనాయక్ విధులు నిర్వహించిన సమయంలో ఉద్యోగుల పీఆర్సీ మంజూరులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. సుమారు రూ.1.25 కోట్ల మేర దుర్వినియోగం జరిగినట్టు భోగట్టా. దీనిపై అప్పట్లో నాయక్‌పై చార్జెస్ ఫ్రేం చేశారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. నిధులు దుర్వినియోగం అయినట్టు విచారణలో బహిర్గతం కావడంతో ఆయన్ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరాయి. కమిషనర్ జె.నివాస్ ఆదేశం మేరకు పరిపాలనా విభాగం (సీసెక్షన్) అధికారులు గోపీనాయక్‌ను సరెండర్ చేశారు. ఏఎంహెచ్‌ఓ–2 బాబూ శ్రీనివాస్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. సీఎంఓహెచ్ గోపీనాయక్‌ను మాతృశాఖకు సరెండర్ చేయాల్సిందిగా వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య నాలుగు నెలల క్రితమే ఆదేశాలిచ్చారు. అయితే తాను కొత్తగా విధుల్లో చేరాను కాబట్టి అవగాహన వచ్చేవరకు ఉండాల్సిందిగా కమిషనర్ ఇప్పటివరకు గోపీనాయక్‌ను కొనసాగించారు.

# ఏపీ శుభారంభం



హోరాహోరీగా తలపడుతున్న ఆంధ్రా, తమిళనాడు క్రీడాకారులు



పోటీలను ప్రారంభిస్తున్న మేయర్ కోనేరు శ్రీధర్ తదితరులు

## సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ ప్రారంభం



షాట్ కొడుతున్న కేరళ క్రీడాకారిణి

**విజయవాడ స్పోర్ట్స్ :** స్థానిక దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో సోమవారం సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ ప్రారంభమైంది. తొలి రోజు జరిగిన టీమ్ ఈవెంట్లలో ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లు విజయం సాధించాయి. ఈ పోటీల్లో ఏడు రాష్ట్రాల నుంచి 180 క్రీడాకారులు పాల్గొంటున్నారు. తొలుత ఈ చాంపియన్‌షిప్‌ను నగర మేయర్ కోనేరు శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో విజయవాడ నగరానికి ఘనచరిత్ర ఉందన్నారు. నగరంలో సౌత్ జోన్ సెపక్‌తక్రా పోటీలు నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ ఆటను నగరపాలక సంస్థ పాఠశాలల్లో ప్రారంభించి ఉత్తమ క్రీడాకారులు తీర్చిదిద్దాలని సెపక్‌తక్రా అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జె.నివాస్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఓఎస్‌డీ పి.రామకృష్ణ, ఏపీ యోగా కో–ఆర్డినేటర్ పి.రవీంద్రనాథ్, 17వ డివిజన్ కార్పొరేటర్ పీఎస్ సుజాత, మాజీ డీఎస్‌డీఓ బి.సుధాకర్, సెపక్‌తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఆర్ ప్రేమ్ రాజ్, యోగేంద్రసింగ్, సౌత్‌జోన్ సెపక్‌తక్రా కన్వీనర్ డి.బాలమురగన్, ఏపీ సెపక్‌తక్రా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సీఎండీ రత్నాకర్, జి.శ్రీనివాసులు, జిల్లా చైర్మన్ బొండా శ్రీనివాసరావు, అధ్యక్షుడు పి.బాలమురళీకృష్ణ, కోశాధికారి డాక్టర్ ఓబులరెడ్డి, పోటీల నిర్వాహక కమిటీ కార్యదర్శి సీహెచ్ రమేష్ పాల్గొన్నారు.

**తొలి రోజు ఫలితాలు :** తొలి రోజు జరిగిన టీమ్ ఈవెంట్లలో ఆంధ్రా జట్లు శుభారంభం చేశాయి. టీమ్ ఈవెంట్ పురుషుల విభాగంలో కేరళ జట్టుపై 0–3 తేడాతో ఆంధ్రా జట్టు విజయం సాధించింది. మొదటి రెగూ ఈవెంట్‌లో ఆంధ్రా జట్టు 24–22, 21–15, రెండో రెగూలో 21–17, 21–15, మూడో రెగూలో 21–13, 21–16 తేడాతో కేరళపై గెలుపొందింది. గోవాపై 0–3 తేడాతో తమిళనాడు విజయం సాధించింది. మహిళల టీమ్ ఈవెంట్‌లో కేరళపై 0–3 తేడాతో ఆంధ్రప్రదేశ్, గోవాపై 0–3 తేడాతో తెలంగాణ, కేరళపై 0–3 తేడాతో గోవా జట్లు గెలుపొందాయి.



సర్వీస్ చేస్తున్న తెలంగాణ క్రీడాకారిణి

# ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

**మద్దిరాల(చిలకలూరిపేట రూరల్):** పాఠశాలలో అభ్యసించిన పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థుల మేధ వికసించాలని కేంద్ర ప్రభుత్వం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసింది. రెండో రోజైన సోమవారం వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు ఎగ్జిబిషన్‌లో తమ ప్రదర్శనలను ప్రదర్శించారు. గణితం, సైన్స్, భౌగోళిక శాస్త్రం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాల్లో వినూత్న ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. రీజనల్‌లో గెలుపొందిన వారు దేశవ్యాప్తంగా జరిగే పోటీలకు అర్హత సాధిస్తారని నిర్వాహకులు తెలిపారు. విజేతలు జాతీయ స్థాయిలో అవార్డులు అందుకుంటారు. 10వ తరగతి విద్యార్థి కె.నాగవెంకటగోపి రూపొందించి వివరించిన ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్మార్ట్‌సిటీస్‌పై ప్రదర్శించిన ప్రాజెక్టులు ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వైజ్ఞానిక ప్రదర్శనలను అబ్జర్వర్ గుణశేఖర్, ప్రిన్సిపాల్ ఎన్వీడీ విజయకుమారి, డిప్యూటీ ప్రిన్సిపాల్ ఎన్.వీరరాఘవయ్య, అధ్యాపకులు పరిశీలించారు.

### జాతీయ స్థాయికి 12 మంది విద్యార్థులు

పోటీలకు ఎనిమిది క్లస్టర్ల పరిధిలోని ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, కేరళ, అండమాన్ నికోబార్, యానాం, పాండిచ్చేరి నుంచి 96 మంది నవోదయ విద్యార్థులు పాల్గొనగా వీరిలో 12 మంది విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కలిగింది. విజేతలకు రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ డైరెక్టర్ పి.పార్వతి, హైదరాబాద్ రీజియన్ నవోదయ విద్యాలయాల అసిస్టెంట్ కమీషనర్ బి.ప్రభాకర్, ప్రదర్శనల అబ్జర్వర్ గుణశేఖరన్, ప్రిన్సిపాల్ ఎన్వీడీ విజయకుమారి, పారిశ్రామిక వేత్త, ధనలక్ష్మి గ్రూపు సంస్థల డైరెక్టర్ వీరనారాయణ బహుమతులు ప్రదానం చేశారు.



మేకిన్ ఇండియాను వివరిస్తున్న విద్యార్థి

### ప్రతిభా పాటవాల ప్రదర్శన అభినందనీయం

దక్షిణ భారతదేశంలో నాలుగు రాష్ట్రాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు వైజ్ఞానిక, కబడ్డీ మీట్‌లో పాల్గొని ప్రతిభా పాటవాలు ప్రదర్శించడం అభినందనీయమని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పి.పార్వతి అన్నారు. మండలంలోని మద్దిరాలలో జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజుల నుంచి జరుగుతున్న క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ముగింపు ఉత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అండర్–14 కబడ్డీ పోటీల్లో బాలుర విభాగంలో మాండ్యా, అండర్–17లో కరీంనగర్, అండర్–19లో శ్రీకాకుళం జట్లు విజేతలుగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. బాలికల విభాగంలో అండర్–14లో మాండ్యా, అండర్–17లో షిమోగా, అండర్–19లో శ్రీకాకుళం జట్లు విజయం సాధించాయన్నారు. మాండ్యా క్లస్టర్ పరిధిలో ఓవరాల్ కబడ్డీ చాంపియన్‌గా నిలిచిందన్నారు.



కబడ్డీలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన మాండ్యా జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

## ఇందిరానగర్‌లో జిల్లా అధికారుల పర్యటన



కాలనీవాసులతో మాట్లాడుతున్న జిల్లా అధికారులు

**వినుకొండ టౌన్:** పట్టణంలోని ఇందిరానగర్ దళిత కాలనీలో కలెక్టర్ కోన శశిధర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు పర్యటించారు. కాలనీ వాసులు మౌలిక వసతులకు దూరంగా ఉన్నట్లు కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో డ్వామా పీడీ పులి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ నాగశివరావును ఇందిరానగర్ సందర్శించారు. కాలనీలో మంచినీటి సదుపాయం లేదని, విద్యుత్ సౌకర్యం కూడా అంతంతమాత్రంగా ఉందని స్థానికులు వివరించారు. కాలనీలో సైడు కాలువలు, సీసీ రోడ్లు లేవన్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. వారి వెంట హౌసింగ్ డీఈ వెంకటరావు, ఏఈ నరసింహారావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్వరరావు ఉన్నారు.

## తెలుగు ఔన్నత్యాన్ని గుర్తించాలి

**గుంటూరు ఎడ్యుకేషన్:** తెలుగు భాష ఔన్నత్యాన్ని విద్యార్థులు గుర్తించాలని, సమున్నతంగా గౌరవించాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రిటైర్డు సంస్కృత అధ్యాపకురాలు డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి సూచించారు. నగరంలోని పట్టాభిపురం టీజేపీఎస్ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన తెలుగు భాషాదినోత్సవంలో ఆమె మాట్లాడారు. వ్యవహారిక భాషోద్యమకారుడిగా గిడుగు వెంకటరామ్మూర్తి అందించిన సేవలు అనన్య సామాన్యమన్నారు. అనంతరం అధ్యాపకులు 'భాషను పరిరక్షించుకుందాం, కాపాడుకుందాం' అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సభాధ్యక్షుడు డాక్టర్ వైవీ శివప్రసాదరావు మాట్లాడుతూ.. తెగువ, సాహసం తెలుగు జాతికి జీవనాడి అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల హిందీ విభాగాధిపతి సుభాష్ చౌహాన్, సంస్కృత విభాగాధిపతి డాక్టర్ పి.దేవేంద్రగుప్తా, అధ్యాపకులు రంగనాయకి, డాక్టర్ అంజనీకుమార్, జయశైలజ, చంద్రికారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ధర్నా




ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

**ఈపూరు:** అధికార పార్టీకి తొత్తులుగా రెవెన్యూ, పోలీసు అధికారులు మారారని పలువురు ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ముప్పాళ్ల గ్రామానికి చెందిన పచ్చల చౌడయ్యను కులం పేరుతో దూషించి, దాడి చేసిన వ్యక్తి కంచేటి చంద్రరావుపై చర్యలు తీసుకోకపోవడంపై సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. దళితులతో అక్రమంగా తెల్లకాగితాలపై సంతకం చేయించుకుని, రుణాలు ఇప్పిస్తానని మాయ చేసిన వ్యక్తిపై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు లేకపోవడం శోచనీయమన్నారు. వినుకొండ ఇందిరానగర్‌లో దళితులపై బీసీలు దాడి చేస్తే వెంటనే వారిపై కేసులు నమోదు చేసిన డీఎస్పీ చౌడయ్యపై దాడి చేసి కులం పేరుతో దూషించిన చంద్రరావును అరెస్ట్ చేయకపోవడం దారుణమన్నారు. అనంతరం తహశీల్దార్ నాగేశ్వరావుకు వినతిపత్రం అందించారు. ధర్నాలో పీడీఎం రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వరావు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, ప్రజా కళామండలి రాష్ట్ర కార్యదర్శి ఉన్నం నాగేశ్వరావు, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయకార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రగతి శీల కార్మిక సమాఖ్య జిల్లా నాయకులు సిద్ది నరసింహారావు, పీడీఎం రాష్ట్ర నాయకులు నల్లపాటి రామరావు పాల్గొన్నారు.

## మిక్చర్ ఎరువుల్లో కల్తీ

**సాక్షి, అమరావతి బ్యూరో:** మిక్చర్ ఎరువులు అమ్మే దుకాణాలపై సోమవారం విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. విజిలెన్స్ సీఐ అంథోనిరాజ్, వ్యవసాయాధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో బెల్లంకొండలోని ఓ దుకాణంలో సోదాలు చేపట్టారు. ఎరువులను పరిశీలించగా ఎరువులు నీటిలో కరుగపోవడం, అడుగుభాగాన ఇసుక చేరటాన్ని గమనించారు. వాటి నాలుగు నమూనాలు తీశారు. ఎరువులు నెల్లూరులోని వినాయక ఫెర్టిలైజర్స్ తయారు చేసినట్లు గుర్తించారు. నమూనాలకు సంబంధించి ఫలితాలు రాగానే కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు. 113 బస్తాలు సీజ్ చేశామన్నారు.



పి.కల్యాణ్, యర్రబాలెం, మంగళగిరి మండలం





కుమార్, చెరుకుపల్లి



పి.చందన, ఐపీడీ కాలనీ, గుంటూరు



ఎస్.కె.నజీమా, మోని, అషు, గుంటూరు

# విఘ్నాలు మాపు విఘ్నేశ్వరా..!


వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మట్టి వినాయకులను కొలిచే వారిని ప్రోత్సహించేందుకు గాను 'కార్పొరేట్ వెంచర్స్' ఆధ్వర్యంలో 'సాక్షి' నిర్వహిస్తున్న 'సెల్ఫీ విత్ గణేశా'కు విశేష ఆదరణ లభిస్తోంది. వాతావరణాన్ని దెబ్బతీసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పక్కన బెట్టి మట్టి ప్రతిమలను ఆరాధిస్తూ భక్తులు ప్రకృతిపై ప్రేమను చాటుకుంటున్నారు. మట్టి విగ్రహాలతో సెల్ఫీ దిగి ఆ ఆనందాన్ని 'సాక్షి'తో పంచుకుంటున్నారు. వాటిలో కొన్నిచిత్రాలు..!

– సాక్షి, గుంటూరు



మట్టి గణ
పరిరక్షిద్దా
ప్రతిష్టించి
గెలుచుకో
హంతో సె
పంపండి.
మీ చిరున
యండి.
ద్వారా డ్ర
రెండో బ
రూ.2వేల
విలువచేసే
అందుకో

వి.వీరు, కొత్తపేట, గుంటూరు





ఎ.వెంకటేశ్వరరావు, చైతన్యపురి, గుంటూరు



ఎ.రామకోటేశ్వరరావు, రొంపిచర్ల, గుంటూరు



ఆర్.పవన్‌కుమార్, సాల్ట్ బజార్, తెనాలి



కె.శ్రీనివాసరావు, శ్యామలానగర్, గుంటూరు



పి.శశికళ, వినుకొండ



డి.శివ, పాలువాయి, రెంటచింతల మండలం



టి.మల్లికార్జునా చారి, కంభంపాడు, మాచర్ల మండలం



ఈదర సంయుక్త, కొరిటెపాడు, గుంటూరు



కృష్ణారెడ్డి, బాపట్ల



...తికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని ...ం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ... కార్పొరేట్ వెంచర్స్ అందించే బహుమతిని ...ండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్ర... ...ల్ఫీ దిగి 91771617171కు వాట్సప్ ద్వారా ... ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. ...మా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజే... ...వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ...ా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, ...హుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి ... గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున ... ఐదు కన్సొలేషన్ బహుమతులు ...ండి.





కె.స్రవంతి, తాడేపల్లి



శ్రీరాం, బాపట్ల

త్యాగయ్య.. క్షేత్రయ్య... రామదాసులు
తనివి తీర వినిపించినది
నాడునాడులా కదిలించేది
వాడవాడలా కరిగించేది
చక్కెర మాటల మూట
చిక్కని తేనెల ఊట
మంచు ముత్యాల పేట..
మధురామృతాల తేట..

..అని తెలుగు భాష గొప్పదనాన్ని ఎలుగెత్తి చాటాడు దేవులపల్లి కృష్ణశాస్త్రి. దేశభాషలందు తెలుగు లెస్స అని కవనాలను ప్రోత్సహించాడు విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయలు. వ్యవహారిక భాషోద్యోమానికి సర్వ శక్తులొడ్డాడు గిడుగు. ఆధునిక సాహిత్యానికి మెరుగులద్ది అడుగు జాడలు వదిలాడు గురజాడ. అక్షరమక్షరంలో అగ్నిశిఖలు రగిలించి సరికొత్త పంథా సృష్టించాడు శ్రీశ్రీ. భాష మనుగడను కాపాడటానికి ఒక్కొక్కరూ సమిధలుగా మారి భావితరాలకు సంపదగా ఎనలేని వారసత్వ సాహిత్య సంపదనిచ్చారు. వారందరికీ జ్యోతలు తెలుపుతూ.. వారి సేవలను తలుచుకుంటూ నేడు మాతృభాష దినోత్సవం సందర్భంగా 'సాక్షి' కథనం.

- తెనాలి, పాతగుంటూరు, యడ్లపాడు, సాక్షి ఎడ్యుకేషన్

## సానుకూల ప్రకటన రాకుంటే రోడ్లపైకే..



మాతృభాష అభివృద్ధికి ఎంతోకాలంగా పోరాడుతు న్నాం. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నపుడు హైదరాబాద్‌లో నిర సన దీక్షలు చేశాం. అధికారం లోకి రాగానే భాషాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. 2013లో కిరణ్‌కుమార్‌రెడ్డి భాషా మంత్రిత్వశాఖ ఏర్పాటు చేశారు. 2014లో విభజనతో బడ్జెట్ లేక నిరుపయోగమైంది. 2015లో విజయవాడ సభ నిర్వహించాం. సీఎం స్పందించి తెలుగు భాష ప్రాధికార సంస్థ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కమిటీ నివేదిక నెలలోగా వస్తుందని చెప్పారు. ఏమీ జరగలేదు. మంగళవారం సీఎం స్పష్టమైన ప్రకటన చేయకుంటే రోడ్లపైకి వస్తాం. ఉద్యమం చేస్తాం.

– డాక్టర్ సామల లక్ష్మణబాబు, అధ్యక్షుడు, తెలుగు భాషోద్యమ సమాఖ్య, తెనాలి

## ప్రభుత్వ కార్యకలాపాలు తెలుగులోనే జరగాలి



ప్రభుత్వ జీవోలను తెలుగులో తీసుకువస్తామని సీఎం చంద్రబాబు ప్రక టించినప్పటికీ అది వాస్తవ రూపం దాల్చలేదు. ఆంగ్లంలోనే జీవోలు, ప్రభుత్వ శాఖల మధ్య ఉత్తర, ప్రత్యుత్తరాలు జరు గుతున్నాయి. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థు లందరూ తెలుగు భాషను ఒక సబ్జెక్టుగా ఎంపిక చేసుకోవడాన్ని తప్పనిసరి చేయాలి. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు అకాడమిని హైదరాబాద్ నుంచి ఏపీకి తీసుకురావడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించకపోవడం సరికాదు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు మేలు జర గాలంటే ఇక్కడ కూడా అకాడమీ రావాలి.

– కేఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ



# తేనె పలుకుల తెలుగు

## పరిపాలన తెలుగులో జరగాలి...



తెలుగు భాషా దినోత్సవాలు నిర్వహించడం కాదు. పరిపాలన మొత్తం తెలుగులోనే జరిగే లా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎప్పటి నుంచో ఈ డిమాండ్ ఉన్నా పరిపాలన మొత్తం ఇంగ్లిష్‌లోనే జరు గుతోంది. 1976లో డిగ్రీ వరకు తెలుగు మీడియం ఉండాలని నిర్ణ యించింది. ఆ మేరకు తెలుగు అకాడమి పుస్త కాలు అందుబాటులో తీసుకొచ్చింది. ఇప్పుడు ఆ స్ఫూర్తి కొరవ డింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే ఇంగ్లిష్‌పై మోజు ఎక్కువ. ప్రభుత్వం ఏమాత్రం చొరవ చూపకపోవడం బాధాకరం.

– వేజళ్ల ఉమామహేశ్వర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, తెనాలి

## నిర్బంధ విద్యగా ప్రవేశపెట్టాలి..



ప్రపంచం మొత్తంలో సుమారు ఆరు వేల భాషలు ఉండగా వాటిలో వేల భాషలు అంతరించే ప్రమాదం ఉందని యునెస్కో ఎప్పుడో ప్రకటించింది. పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు తమ భాషల అభ్యున్నతికి చక్కగా పాటు పడు తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా భాష ప్రాధాన్యాన్ని గుర్తించాలి. విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకూ తెలుగు భాషను నిర్బంధ విద్యగా ప్రవేశపెట్టాలి.

– హేమలత, ఉపాధ్యాయిని, రచయిత్రి, యడ్లపాడు



## ప్రభుత్వానికి చిత్తశుద్ధి కావాలి..



మనిషి పుట్టుకతోనే భాషతో బంధం ఏర్పడు తుంది. మాతృభాషలో రాణిస్తేనే మనిషికి ఏ భాషపై నైనా పట్టు దొరుకుతుంది. అలాంటి వారు ఏ రంగంలో నైనా రాణిస్తారు. మనిషికి తల్లి తర్వాత స్థానం భాషదే. అంత ప్రాధాన్యం కలిగిన భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే. ప్రపంచ భాషల కంటే తెలుగు మధురమైంది. సరళమైంది. భాష సంరక్ష ణకు ప్రభుత్వంతో పాటు యువతకు కూడా చిత్తశుద్ధితో ముందుకు రావాలి.

– సయ్యద్ జానీబాషా, రచయిత, గుంటూరు

## మన భాష వద్దనడం దౌర్భాగ్యం..


మనం నిత్యం తెలుగులో సంభాషించాలి. భావితరాలకూ భాషపై మక్కువ కలిగించాలి. భాష జీవనదిలా సాగాలి. భాష కనుమరుగు కాకుండా చూడాలి. ప్రాచీన సాహిత్యాన్ని నేటి తరానికి వారసత్వ సంపదగా అందించే ప్రయత్నం జరగాలి. అందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. సాదాసీదా పనులో ఆ పని కాదు. యజ్ఞంలా చేయాలి. అప్పుడే భాషకు మనుగడ.

– తుర్లపాటి శంభయాచార్య, సంకీర్తనోపాసకుడు



## హోదా వచ్చినా..

తెలుగుకు ప్రాచీన భాష హోదా వచ్చినా ఉపయోగం ఏం జరిగింది. కన్నడ, తమిళ భాష లు మాట్లాడేవారితో మన పోటీపడలేకపోతున్నాం. ఇంగ్లి ష్‌పై మోజు ఏమాత్రం తగ్గడం లేదు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కొంత ప్రయ త్నం జరిగింది. ఇప్పుడు నినాదాలు చేసినంత గా కృషి జరగడం లేదు.



– అలపర్తి వెంకట సుబ్బారావు, బాలసాహితీ వేత్త, దుగ్గిరాల

# సాక్షి క్లాసిఫైడ్స్



## EDUCATION

■MBBS, BDS, BAMS, BHMS, (గైడెన్స్ కొరకు),10th, ఇంటర్, AP Nos, NIOS, డిగ్రీ, PG (all groups) BTech,MTech, BEd, MBA, MCA. Dr.సలాం ✆ 99639 11565 [G-597389]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-408]

■పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్స్ జరుగుచున్నవి. last date: 15-09-2017. కోర్సులు: Health Assistant, DMLT, DRGA, DANS Genious కాలేజీ, గుంటూరు✆9110352405 [G-617268]

■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటీ శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-597461]

## TRAINING

■BHMS Management Seat in Karnataka Top Homeopathy College in Dharwad 15L pkg. Last 2 Seats. Ph 9642197334. [HA-3008]

## REALESTATE

■అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617318]

■CHపేట-నరసరావుపేటరోడ్డులో గోవిందపురం వద్ద గుడి, బడి ఇళ్ళ మధ్యన, తక్షణం ఇళ్ళు కట్టుకోగలిగిన ప్లాట్లు కలవు✆8885100666, 9391772345 [G-617320]

## HOUSE FOR SALE

■ కొండపల్లి RCM కాలనీలో డూప్లెక్స్ హౌస్ 3 బెడ్‌రూమ్స్ హోమ్ థియేటర్‌తో అమ్మకానికి గలదు. రేటు 40 లక్షలు. సంప్ర: 7569963706, 9014536633 [C-860764]

## పొలము అమ్మబడును

■ప్రకాశంజిల్లా, పెద్దారవీడుదగ్గర, 20 ఎకరాలు పొలం - కరెంటు, బోరు, ఫెన్సింగ్ మరియు క్లియర్ టైటిల్‌తో ఉన్నది అమ్మబడును. వివరాలకు సంప్ర॥ ✆ 97048 54047 [O-595422]

## RENT/ LEASE

■ New 3BHK flat No: 402 in Vaibhav Residency park road SVN Colony.Guntur for rent /lease Ph: 9293408520, 9866436860 [C-860761]

## TO-LET

■గుంటూరు Medial Club / Tobacco Board ఎదురు Rishivalley Homes నందు 10x11సైజు ఆఫీసులకు మాత్రమే అనుకూలమైనది. అద్దెకు గలదు.సంప్ర: 9246892464 [C-860778]

## SERVICES

## BUSINESS OFFER

■7సం॥ నుండి గుంటూరు అరండల్‌పేటలో విజయవంతంగా సాగుతున్న ఆరోగ్యసంస్థ నందు పెట్టుబడిపెట్టి అత్యధిక లాభం ప్రతినెల పొందే అవకాశం అగ్రిమెంట్ కలదు. సం॥98499 89951 [G-597441]

■శ్రీనివాస క్యాండిల్స్ః అచ్చులు మైనం మేమే ఇస్తాం తయారైన కొవ్వొత్తులు మేమే కొంటాం. రోజువారి సంపాదన. తువ్వ కాలువ వద్ద, బాపట్ల సంప్ర॥ 79976 69385 [G-611920]

■మెట్ట ప్రాంత సేద్యానికి శక్తివంతంగా పని చేసే కర్షక్ స్మార్ట్ గేర్ వీడర్ (డీజల్ మినీ టిల్లర్) 50% ప్రభుత్వ సబ్సిడీ పై పరిమిత ఫండ్స్ ఉండగానే మీ దగ్గర్లో ఉన్న ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులను వెంటనే సంప్ర: రత్నం ఇంజనీర్స్, RJY. 98491 42903, 98492 25736, 0883-2429161. [R-10438]

## FOR SALE

■గుంటూరు డొంకరోడ్ మెయిన్‌సెంటర్‌లో మంచిరన్నింగ్‌లో ఉన్న లేడిబ్యూటీపార్లర్ యథ తథంగా (సామాగ్రితో) అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9391195176, 9700317933 [G-597454]

## GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095615131 [G-617332]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-597452]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

## HEALTH CARE



## WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

## LOANS

■హౌసింగ్ లోన్స్, తనఖా లోన్స్ కావలసిన వారికి వెంటనే ఋణ సదుపాయం కల్పించబడును. సంప్రదించవలసిన ఫోన్ నెం. 99490 88429 [G-144]

## WANTED

■GNTలో 1000 మందికి అవకాశం ఇచ్చిన కంపెనీలో డిగ్రీ,BTech,MTech,Pharmacy Nursing, MBA etc 120 mem only. Full time-10000 ✆8686011628, 8106142058 [G-597470]

■గుంటూరు ఆటోనగర్‌లోని పెట్రోల్‌బంక్ నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. మరియు క్లీనర్స్, సూపర్‌వైజర్స్ కావలెను.✆8686308734, 8074546302 [G-597469]

■నాగార్జున యూనివర్శిటీ దగ్గర పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. అ:10th జీతం:9500(12గం॥లకు) అదనంగా PF+ ESIకలదు. ✆9391787444, 9133151118 [G-617334]

■Earn Extra income without leaving your present job or business, part time/ Full time. Free trainings & No Investments ✆95730 17417 [G-1041]

■SSC/ ఇంటర్(పాస్/ఫెయిల్) ఐన 18 మంది (స్త్రీ/పు) మా సంస్థలో ఉద్యోగాలు కలవు. జీతంః 9000/-+బోనస్+ ఫ్రీ రూమ్. 29సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్, 14/3, అరండల్‌పేట, గుంటూరు. 91609 96161 [G-12277]

■ప్రముఖ ఐరన్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్(Male), లేడి కాషియర్, మార్కెటింగ్ యువకులు, కారు డ్రైవర్లు, 207 డ్రైవర్లు అర్జెంటుగా కావలెను. నల్లపాడురోడ్డు, గుంటూరు. 81254 52525 [G-617262]

■Google SEO ద్వారా ఇంటి నుంచి లేదా పెద్ద కంపెనీలలో Job చేస్తూ మంచి డబ్బు సంపాదించే అవకాశం కలదు. 93939 35087 [G-1034]

■వెంటనే కావలెను. GTS కంపెనీలు, కాలేజీలు ఆఫీసులలో రిసెప్షనిస్ట్-10, కం॥ఆపరేటర్స్ -15, అకౌంటెంట్స్-10,ఇన్‌ఛార్జెస్-20,కలెక్షన్‌బాయ్స్-30, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్-10.అః7th-PG.Ph:9652847439 [G-617333]

■గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు యువతీ, యువకులు, గృహిణులు, రిటైర్డ్ అయినవారు మరియు ఔత్సాహికులు కావలెను.జీతం:10వేలు ✆7981213624 [G-617301]

■Wanted Receptionist with computer work ANM,GNM,StaffNurses&PROwithdegreefor Kishore diabetic sugar specialiaty hospital, kothapet, Gnt✆7799200404,9440794153 [G-597432]

■ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థలో పని చేయుటకు వయస్సు 35సం॥వారు కావలెను. జీతంః 10వేలు, భోజనం + వసతి కల్పించబడును. 91004 54161 [G-549335]

■తెనాలిలోని ప్రముఖ క్రాంతి డిజిటల్ స్టూడియోలో పనిచేయుటకు ఫొటోషాప్, వర్క్ అనుభవం గల యువతీ, యువకులు కావలెను. బెరాకా చర్చి ఎదురు, ఐతానగర్-సం॥ 90320 45996 [G-609706]

■మా నూతన శాఖలో 36(స్త్రీ/పు) ఉద్యోగాలు జీః9500/-+బోనస్+ఫ్రీ రూమ్. అః10-డిగ్రీ(పాస్/ఫె) 32సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్స్, 14/3, అరండల్‌పేట, గుంటూరు. 90147 67709 [G-12276]

■బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు పార్ట్ టైం, ఫుల్ టైం సప్లయర్స్, లిక్కర్‌బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వసతి+ భోజన సౌకర్యం కలదు. సంప్రః 7032784260 [G-139]

■ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు బ్యాంక్‌ఎండ్ అభ్యర్థులు కావలెను. జీతం : 8000/- ✆9246485998, 8099976998 [G-617267]

■అభినందన ఎవెన్యూస్(P)Ltd నందు SO, DO, DMగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. జీతం+కమీషన్‌తో అధిక ఆదాయం.ఇంటర్వ్యూః2-9-17.లక్ష్మీపురం, మెయిన్ రోడ్, HDFC బ్యాంక్ ఎదురు. సం॥ 93476 75141 [G-609705]




■హోమ్‌క్లీనింగ్ సర్వీస్ నందు పనిచేయుటకు 18-25సం.లోగల యువకులు కావలెను. జీతం: 6500/-OT కలదు. అ:10th ఆపై. లోకల్ వారికి ప్రాధాన్యత ✆8328164530,9492308562 [G-597460]

■అర్జంటుగా కావలెను.LTD కంపెనీలలో కం॥ ఆపరేటర్స్-10,సూ.వైజర్స్-15, రిసెప్షనిస్ట్-5, టెలికాలర్స్-25,మనీరికవరీ-10,అకౌంటెంట్స్ -5,ITIహెల్పర్స్-5.అ:7th-PG✆7993976590 [G-617328]

■తెనాలిలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను.8గం॥డ్యూటీ,12గం॥డ్యూటీ వసతి భోజనం +ఆకర్షణీయమైన జీతం. Cont: శ్రీచంద్ర సెక్యూరిటీ సర్వీస్, తెనాలి. 9618485329, 8978904279 [G-617273]

■గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు B.Sc, GNM నర్సులు, కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఓల్డ్ క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. 8099658999, 9640511072 [G-617275]

■Wanted femele computer operator, ANM, GNM, Nursing Staff & male compondars. Cont: Kothapet, Guntur✆9515184772, 8185935783 [G-617272]

■అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్త రికార్డ్స్ వ్రాసి నందుకు వారం, వారం అధిక ఆదాయం పొందండి. ✆ 70320 47644. [T-2264]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ గుంటూరు జిల్లా దాచేపల్లి ఏరియాలో ప్రముఖ సిమెంటు ఫ్యాక్టరీలో గార్డ్‌లుగా పనిచేయుటకు డ్రైవర్లు, కం॥ఆ॥ కావలెను. వ॥ 25-40లోపు. ✆ 83746 14105 [B-599196]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు నర్సరావుపేటలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతం వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-591]

■వంటమాస్టర్లు కావలెను. అనంతపురం నగరంలో ప్రముఖ హోటల్ నందు పనిచేయడానికి మంచి అనుభవము కల్గిన వంట మాస్టర్లు (టిఫెన్, భోజనము), వర్కర్లు కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. సెల్ : 9441143515. [A-1022]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94943 78611 [B-0066]

■ మంగళగిరి దగ్గర కాజ ఏరియాలో పనిచేయుటకు 6 గురు సెక్యూరిటీ గార్డులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: ✆ 91331 51118. [B-599109]

■అదృష్టం చెప్పిరాదు - దురదృష్టం చెప్పిపోదు. కాని మీ కోసం తెచ్చింది. జాబ్స్ మా కంపెనీ BBMC మీ ఏరియాల్లో ఉంటూ పనిచేసుకోవచ్చు. 10 పోస్టులు మాత్రమే కలవు. Qly: 10th. 8142009970. www.homejob999.com [R-230]

■ గుంటూర్ లోని హస్పిటల్ లో పని చేయుటకు ల్యాబ్ టెక్నిషియన్ కావలెను. సంప్ర: 9391733733 / 08632336668 [HA-5835]

■ ప్రముఖ ఐస్ క్రీం ప్లార్లర్‌లో పనిచేయుటకు 10th చదివిన గర్ల్ & బాయ్స్ కావలెను. పార్ట్ టైం బాయ్స్ కూడా కావలెను. గుంటూరు వారికి మాత్రమే. ✆ 9296456456, 9246496668. [B-599176]

■ Foton Decors (విజయవాడ) సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన 3డి స్టూడియో మ్యాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ (F) కావలెను. టూ వీలర్ తప్పనిసరి ✆ 93464 19999 [B-93]




### గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

### ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

☞ గుంటూరు సిటీ : 97034 67843, 97058 28797, 97030 13015, 92904 02000

☞ రీజినల్ సెంటర్స్ : తెనాలి - 9010223706 ✣ రేపల్లె -9912220356 ✣ బాపట్ల - 95055 07638 ✣ నరసరావుపేట - 97018 34262 ✣ పిడుగురాళ్ల - 9010001840 ✣ మాచర్ల - 97053 46588 ✣ సత్తెనపల్లి - 9951602950 ✣ చిలకలూరిపేట -90102 03704 ✣ వినుకొండ -97054 44152 ✣ పొన్నూరు -9505507638 ✣ మంగళగిరి - 99122 20356

# పింఛన్ల కోసం ఫిర్యాదులు

- కలెక్టర్ గ్రీవెన్స్‌కు అర్జీల వెల్లువ



ఫిర్యాదును పరిశీలిస్తున్న కలెక్టర్ కోన శశిధర్

**గుంటూరు వెస్ట్:** 'నా భర్త దేశ స్వాతంత్రం కోసం జైలుకు వెళ్లారు. నేను కూడా ఆయనకు ఎంతో సహకారంగా ఉన్నాను. ఇప్పుడు నా వయస్సు 95 ఏళ్లు. నాకు కుటుంబ జరగడం ఇబ్బందిగా ఉంది. స్వాతంత్ర సమర యోధులకిచ్చే పింఛన్ ఇప్పించరూ..' అని మంతెనవారి పాలెంకు చెందిన ఓ వృద్ధ మహిళ కలెక్టర్ కోన శశిధర్‌ను ఆశ్రయించింది. సోమవారం స్థానిక జడ్పీలో జరిగిన కలెక్టర్ గ్రీవెన్స్‌కు ఫిర్యాదులు అధికంగా వచ్చాయి. కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులు వాటిని పరిశీలించి సంబంధిత శాఖలకు బదిలీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ బాధితులను పదే పదే తిప్పించుకోకుండా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కొందరు బాధితుల తెలిపిన ఇబ్బందులివీ.. తన ఇద్దరు కుమార్తెలను పోషించలేకపోతున్నానని, వారికి ప్రభుత్వ వసతి గృహంలో ఆశ్రయం కల్పించి ఆదుకోవాలని గుంటూరుకు చెందిన కల్పన కోరారు. కళాకారులకు ఇచ్చే పింఛన్ గతంలో ఇచ్చారని, ఇప్పుడు ఇవ్వడం లేదనీ, ఇల్లు గడవడం కూడా కష్టంగా ఉందనీ, కళాకారుల పింఛన్‌ను పునరుద్ధరించాలని కారంపూడికి చెందిన కడియం యోహాన్ అర్జీ అందజేశారు.

## కన్నకొడుకులే వేధిస్తున్నారు..



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయారావు

**గుంటూరు ఈస్ట్ :** జిల్లా పోలీసు కార్యాలయంలోని అర్బన్ కార్యాలయంలో సోమవారం అర్బన్ ఎస్పీ విజయారావు గ్రీవెన్స్ నిర్వహించారు. అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయారావు సుమారు 60 ఫిర్యాదులు స్వీకరించారు. 40 రోజులుగా తమ కుమారుడి జాడ తెలియ లేదని, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని మాచర్లకు చెందిన మంజులా నాగరాజు, లక్ష్మి ఫిర్యాదు చేశారు. మంగళగిరిలో స్థలం కొనుగోలుకు లక్ష అడ్వాన్స్ ఇచ్చానని, ఆ సొమ్ము తిరిగి ఇమ్మంటే బెదిరిస్తున్నాడని విజయవాడకు చెందిన షేక్ సనాఉల్లా ఫిర్యాదు అందజేశారు. కన్నకొడుకులు ముద్ద పెట్టకపోగా వృద్ధాప్యంలో వేధిస్తున్నారని సంజీవనగర్, గోరంట్ల, గుంటూరుకు చెందిన ముగ్గురు ఎస్పీని ఆశ్రయించారు.

## నా కుమారుడి ఆచూకీ తెలపరూ..



ఫిర్యాదులు స్వీకరిస్తున్న రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు

**గుంటూరు ఈస్ట్ :** జిల్లా పోలీసు కార్యాలయంలోని రూరల్ కార్యాలయంలో సోమవారం రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు గ్రీవెన్స్ నిర్వహించారు. రూరల్ ఎస్పీ సుమారు 30 ఫిర్యాదులు స్వీకరించారు. వృద్ధులు, వికలాంగుల కోసం గ్రౌండ్ ఫ్లోర్‌లోనే గ్రీవెన్స్ నిర్వహించారు. పంటను తన కొడుకు ధ్వంసం చేశాడని, తనకు న్యాయం చేయాలని భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన గుడిపల్లి వెంకట్రావు ఫిర్యాదు చేశారు. తన కుమారుడి ఆచూకీ తెలపాలని కొల్లిపర మండలం కొల్లిపర గ్రామానికి చెందిన పరిశ కుమారి అర్జీ అందేశారు. తన స్నేహితులు జాగర్లమూడి గోపీ, పసుపులేటి ఫణి, శ్రీకాంత్ తన ఏటీఎం కార్డు తీసుకుని, ఒక లక్షా ముప్పై మూడు వేలు డ్రాచేసి, మోసం చేశారని తుళ్ళూరు మండలం, నెక్కలి గ్రామానికి చెందిన ఆర్ల వినయ్‌కుమార్ ఫిర్యాదు చేశారు.

## ఉత్సవాల ఊసేది!



లిఫ్ట్‌లో వెళ్లేందుకు లైనులో బారులుతీరిన భక్తులు

**సాక్షి, విజయవాడ :** ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఈ ఏడాది కూడా కష్టాలు తప్పేలా లేవు. ఏర్పాట్ల విషయంలో దుర్గగుడి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటమే ఇందుకు కారణం. వచ్చే నెల 21వ తేదీ నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకు ఉత్సవ ఏర్పాట్లపై అధికారులు ఏ విధమైన సమావేశాలు నిర్వహించలేదు. కనీసం దసరా పనులకు టెండర్లు పిలిచి, పనులు ఖరారు చేయడం లేదు. మరోవైపు దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. దసరా ఉత్సవాల సమయానికి పూర్తయ్యే అవకాశాలు కనిపించడంలేదు.

**నత్తనడకన నాలుగు లిఫ్ట్‌ల నిర్మాణం...**

ప్రస్తుతం మల్లికార్జున మహామండపం నుంచి కొండపైకి చేరుకునేందుకు మెట్ల మార్గంతోపాటు రెండు లిఫ్ట్‌లు మాత్రమే ఉన్నాయి. ఈ రెండు లిఫ్ట్‌లు భక్తులకు సరిపోవడంలేదు. దీంతో లిఫ్ట్‌ల వద్ద భారీగా భక్తులు లైనులో పడిగాపులు పడుతున్నారు. ఒక్కోసారి తోపులాటలు కూడా జరుగుతున్నాయి. దీంతో సుమారు రూ.2.5 కోట్లతో నాలుగు లిఫ్ట్‌లను మహామండపంలో నిర్మిస్తున్నారు. ఒక్కో లిఫ్ట్‌లో ఒకేసారి 25 మంది వెళ్లే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే, లిఫ్ట్‌ల ఏర్పాటు పనులు నెమ్మదిగా సాగుతున్నాయి.

## అనుమానం పెనుభూతమై..

**భార్యను బండతో కొట్టి చంపిన భర్త**





కమలకుమారి మృతదేహం (ఇన్‌సెట్‌లో) నిందితుడు లక్ష్మణ్

**గంపలగూడెం (తిరువూరు) :** వేరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో భార్యను భర్త కిరాతకంగా హత్య చేసిన ఘటన మండలంలోని పెనుగొలనులో సోమవారం జరిగింది. ఘటనపై మృతురాలి తల్లి దుబ్బాకు నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన ఇనపనూరి లక్ష్మణ్ తన భార్య కమలకుమారి (27)ని పచ్చడిబండతో బలంగా కొట్టి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్సై శివరామకృష్ణ సంఘటన వివరాలు తెలిపారు. విస్సన్నపేట మండల పుట్రేలకు చెందిన తన అక్క కుమార్తె కమలకుమారిని లక్ష్మణ్ పన్నెండేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. అనుమానంతో లక్ష్మణ్ రోజూ తన భార్యను వేధించేవాడు. పెద్ద మనషులు మందలించినా మార్పు రాలేదు. వేధింపులు తాళలేక ఏడాది కిందట కుమారి పుట్టింటికి వెళ్లిపోయింది. తిరిగి తొమ్మిది నెలల కిందట పెనుగొలను వచ్చింది. కొన్నిరోజులుగా మళ్లీ తన కూతురుని వేధించడం మొదలుపెట్టాడు. ఈ నేపథ్యంలో సోమవారం లక్ష్మణ్ అతని అన్న సర్వేశ్వరరావు సహకారంతో కమలకుమారిని హత్యచేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

**సత్తెనపల్లి:** శతాధిక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పట్టణంలోని నాగార్జుననగర్‌లో సోమవారం జరిగింది. బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన మేకల ఆదెమ్మ(102), బుచ్చిరెడ్డి దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నలుగురికి వివాహాలు అయ్యాయి. భర్త బుచ్చిరెడ్డి గతంలో మృతి చెందటంతో నాగార్జుననగర్‌లో నివశిస్తున్న మనవడు మేకల రామిరెడ్డి వద్ద ఉంటుంది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఆమె మృతి చెందింది. మృతురాలికి మనవళ్లు, మునిమనవళ్లు 15 మంది ఉన్నారు.

## ముస్లింలను కామన్ సివిల్ కోడ్ పరిధిలోకి తేవడం తగదు

**ముస్లిం జేఏసీ కన్వీనర్ మునీర్ అహ్మద్**

**లబ్బీపేట (విజయవాడ తూర్పు) :** భిన్నత్వంలో ఏకత్వంతో సర్వమతాలకు నిలయంగా ఉన్న భారతదేశంలో ముస్లిం వివాహ సంప్రదాయాన్ని కామన్ సివిల్ కోడ్ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం సమర్థనీయం కాదని ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మునీర్ అహ్మద్ అన్నారు. లబ్బీపేటలోని తన కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల సుప్రీం కోర్టు ఒకేసారి మూడు తలాక్‌లు చెప్పడాన్ని ఆరు నెలల పాటు నిషేధిస్తూ ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని పేర్కొన్నారు. కోర్టు నిషేధం చింది ఒకేసారి మూడు తలాఖ్‌లు చెప్పడాన్నే కానీ ఇస్లాం విధానంలో మూడు నెలల్లో మూడు తలాక్‌లు చెప్పాడాన్ని తప్పుపట్ట లేదని అన్నారు. దానికి చట్టబద్ధత ఉందన్నారు. కోర్టు తీర్పును సాకుగా చూపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం సంప్రదాయాలను గౌరవించకుండా కామన్ సివిల్‌కోడ్ పరిధిలోకి తీసుకురావాలని చేసే ప్రయత్నాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఒకటో తేదీన భోపాల్‌లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సమావేశం కానుందని పేర్కొన్నారు. కీలక నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. భారత రాజ్యాంగంలో ఆయా మతాలకు ప్రాథమిక హక్కులు కల్పించారని, వాటిలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదనే విషయాన్ని బయటకు రానీయక పోవడం శోచనీయమని అన్నారు.

## నంద్యాలలో టీడీపీ నైతికంగా ఓడిపోయింది



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి

- బ్లాక్ మెయిల్ చేసి గెలుపొందారు
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పిరెడ్డి

**గుంటూరు వెస్ట్:** నంద్యాల్లో గెలిచామని విర్రవీగుతున్న తెదేపా నైతికంగా దారుణంగా ఓటమి పాలయ్యిందని వై.ఎస్.ఆర్.సి.పి. రాష్ట్ర కార్యదర్శి అప్పిరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అరండల్‌పేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు, పోలీసు యంత్రాంగాన్ని బెదిరించడం తోపాటు స్థానికులను అనేక ప్రలోభాలకు గురిచేశారన్నారు. లొంగని కొంతమందిని వారి ఆధార్, రేషన్ కార్డులు తీసుకుని బెదిరించారన్నారు. రాష్ట్రం మొత్తం ఈ వ్యవహారాన్ని గమనిస్తుందన్న విషయాన్ని మంత్రులు, ముఖ్యమంత్రి మరచిపోయి, గెలిచామని సంబరపడి పోతున్నారన్నారు. ప్రజలు మా వెంటే ఉన్నారన్న ముఖ్యమంత్రి ఉద్యోగులకు సంబంధించిన 250 బ్యాలెట్ ఓట్లలో ఒక్కటి కూడా అధికార పార్టీకి పడలేదన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేకపోవడం గమనార్హమన్నారు. దీనినిబట్టి ఉద్యోగుల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తమ పార్టీ నుంచి గెలిచి తెదేపాలో చేరిన 20 మంది శాసన సభ్యులతో రాజీనామా చేయించి మళ్లీ గెలిపించుకోవాలని సవాలు విసిరారు. అప్పుడు దానిని తాము రిఫరెండంగా స్వీకరిస్తామన్నారు. విలువలకు నిలువుటద్దం తమ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని అప్పిరెడ్డి కొనియాడారు. తమ పార్టీలోకి వస్తానన్న శిల్పా చక్రపాణిరెడ్డితో ఎం.ఎల్.సి. పదవికి రాజీనామా చేయించారన్న విషయాన్ని గుర్తుచేశారు. ఇతర పార్టీలో గెలిచిన వారికి మంత్రి పదవులిచ్చిన నీచమైన చరిత్ర చంద్రబాబుదేనని విమర్శించారు. ధీమా, ధైర్యం ఉంటే ఎన్నికల గోదాములోకి రావాలన్నారు.

**నంద్యాల్లో తెదేపా వైఖరి స్పష్టమయ్యింది: ఆతుకూరి**

వై.ఎస్.ఆర్.సి.పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆతుకూరి ఆంజనేయులు మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల ద్వారా తెదేపా నైజం ప్రజలకు అర్థమయ్యిందన్నారు. విజయం కోసం ఎన్ని అడ్డదారులు తొక్కాలో అన్నీ చేశారన్నారు. బహుమతులు, డబ్బులు, మద్యం ఇలా ఏ అంశాన్ని వదలకుండా విచ్చలవిడిగా పంపిణీ చేశారన్నారు. తమ పార్టీ నియమాలను ఉల్లంఘించకుండా ఎన్నికల బరిలో నిలిచిందని చెప్పారు. అంగ బలం, అర్థబలంతో గెలిచిన భూమా కుటుంబం మాత్రమే అక్కడ సంబరం చేసుకుంటుందని, ప్రజలు మాత్రం తెదేపా గెలవడం వల్ల తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఈచంపాటి వెంకట కృష్ణ (ఆచారి), విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పానుగంటి చైతన్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, గుడిపూడి సర్పంచి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

Portal Updates:
www.sakshieducation.com
➔ 264 Assistant & Assistant Manager Posts at LIC HFL
➔ IBPS RRBs Officers & Assistants Online Practice Tests
➔ AU: B.Sc. II Semester (CBCS) May 2017 Exam Results

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
గుంటూరు | మంగళవారం | ఆగస్టు | 29 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

# స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

**జనరల్ స్టడీస్ ఫిజిక్స్ ప్రత్యేకం**

## మాదిరి ప్రశ్నలు

**1.** ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
3) డైనమో 4) పెన్సిలిన్

**2.** భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
1) 365 రోజులు 2) 30 రోజులు
3) ఒక రోజు 4) 12 గంటలు

**3.** 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
1) కింది వాతావరణం చల్లబడటం
2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
3) ఉపరితల వాతావరణం చల్లబడటం
4) కింది వాతావరణం వేడెక్కడం

**4.** జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం

**5.** కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) శూన్యంగా ఉంటుంది
4) స్థిరంగా ఉంటుంది

**6.** కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
1) ఇనుము 2) మెగ్నీషియం
3) అల్యూమినియం 4) సిలికాన్

**7.** 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
1) వక్రీభవనం
2) సంపూర్ణాంతర పరావర్తనం
3) వికిరణం 4) వివర్తనం

**8.** 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
2) విశ్వం 3) నేరం
4) రాత ప్రతులు

**9.** ఘర్షణ..?
1) గతి త్వరణాన్ని పెంచుతుంది
2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

**10.** ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు
3) నీలం 4) తెలుపు

**11.** 'దయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి

**12.** 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?



1) క్రిట్రాన్ 2) MOSFET
3) ఘనస్థితి రిలే 4) సొలినాయిడ్

**13.** వజ్రం దేని రూపాంతరం?
1) సిలికాన్ 2) కార్బన్
3) హైడ్రోజన్ 4) సోడియం

**14.** శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
1) ఇనుము 2) కార్బన్
3) సిలికాన్ 4) సోడియం

**15.** కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
1) అతినీలలోహిత కిరణాలు
2) మైక్రో తరంగాలు
3) పరారుణ వికిరణం
4) రేడియో పౌనఃపున్య వికిరణాలు

**16.** డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
3) పాలి వినైల్ క్లోరైడ్
4) పాలి బ్యుటెన్

**17.** 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
1) పొటాషియం క్లోరైడ్
2) సెల్యూలోజ్ నైట్రేట్
3) పొటాషియం నైట్రేట్
4) సెల్యూలోజ్ అసిటేట్

**18.** బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు

**19.** 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
1) 1 2) 2 3) 3 4) 2, 3

**20.** ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
1) బెర్నౌలీ సిద్ధాతం
2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
3) పాస్కల్ సూత్రం
4) ఆర్కిమెడిస్ సూత్రం

**21.** సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
1) మైక్రో తరంగాలు
2) పరారుణ తరంగాలు
3) శబ్ద తరంగాలు
4) అతిధ్వని తరంగాలు

**22.** డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
1) అనునాద శబ్దం
2) సంపోషక వ్యతికరణం
3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
4) శబ్ద పరావర్తనం

**23.** ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
1) ఎరుపు 2) తెలుపు
3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు

**24.** రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
1) అనుదైర్ఘ్య తరంగాలు
2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 4 | 4) 3 | 5) 4 |
| 6) 4 | 7) 2 | 8) 2 | 9) 3 | 10) 2 |
| 11) 3 | 12) 1 | 13) 2 | 14) 3 | 15) 3 |
| 16) 2 | 17) 2 | 18) 2 | 19) 3 | 20) 3 |
| 21) 4 | 22) 4 | 23) 4 | 24) 4 | |

# Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

**పదో తరగతి మ్యాథమెటిక్స్ (ఇం.మీ.) ప్రత్యేకం**

## REAL NUMBERS

### Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

**1.** Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

**Sol:** Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

**2.** Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

**Sol:** Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

### Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

### The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as

$x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

**Ex:** $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

**1.** Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

**Sol:** i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

**2.** Check whether $6^n$ can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

**Sol:** n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that $6^n$ can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

**3.** Find the value of x, y, z in the given factor tree




*(Visualization & Representation)*

**Sol:** From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

# How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

## MODEL QUESTIONS

***Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:***

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

**1.** How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

**2.** Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these






**3.** Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

**4.** Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

**5.** The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

***Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.***

**6.** ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
***Conclusions:***
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

**7.** ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
***Conclusions:***
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

***Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.***

**8.** ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
***Statements:***
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

**9.** ***Conclusions:***
All F are G. Some C is Q
***Statements:***
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

**10.** ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
***Statements:***
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

***Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.***

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

**11.** On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

**12.** Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

**13.** How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

**14.** Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

**15.** What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

## Key with Solutions


*(1-5)*

| Person | Month | Temple |
|---|---|---|
| R | May | Shiridi temple |
| T | July | Konark Sun Temple |
| Q | June | Somnath temple |
| P | August | Akshardham |
| U | February | Kapaleeshwarar Temple |
| S | December | Simhachalam Temple |
| V | September | Trimbakeshwar temple |


**1) b 2) d 3) a 4) d 5) e**

*(6-10)*


**6) c;**
From statement 3,





**7) c;**
From statement 3,





From statement 5,





**8) d;**




**9) a;**




**10) d;**




*(11-15)*

| | | |
|---|---|---|
| 8 | H | Manager |
| 7 | A | Teacher |
| 6 | G | Businessman |
| 5 | F | Lawyer |
| 4 | D | Banker |
| 3 | B | Chef |
| 2 | C | Doctor |
| 1 | E | Engineer |

**11) e 12) b 13) b 14) c 15) c**

## కేజ్, పెన్ కల్చర్‌పై మత్స్యకారులకు శిక్షణ



కేజ్, పెన్ కల్చర్‌పై అవగాహన కల్పిస్తున్న మత్స్యశాఖ అధికారులు

**భవానీఐలాండ్ (తాడేపల్లి రూరల్) :** పోలకంపాడు ఫిషర్‌మెన్ సొసైటీ, శ్రీకనకదుర్గ మత్స్యకార మహిళా సభ్యులకు గుంటూరు జిల్లా మత్స్య శాఖ అధికారులు సోమవారం ప్రకాశంబ్యారేజ్ రిజర్వాయర్‌లో కేజ్ కల్చర్, పెన్ కల్చర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఏడీ గాలి దేవుడు మాట్లాడుతూ పోలకంపాడులో ఉన్న రెండు మత్స్యకార సొసైటీల నుంచి 50 మందిని ఎంపిక చేసి రిజర్వాయర్‌లో కేజ్, పెన్ కల్చర్‌లో చేపపిల్లలను ఎలా పెంచాలి, వాటి పోషణ ఎలా చూడాలి అనే విషయాలపై రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు కాకినాడ నుంచి శిక్షణోపాధ్యాయులు మాధవీలత వచ్చారని చెప్పారు. కేజ్ కల్చర్‌లో చేపల పెంపకం ఉపయోగాలను వారికి తెలియజేయడంతో పాటు, ఏపీ టూరిజంతో ఒప్పందం చేసుకొని ఆక్వేరియంకు సంబంధించిన చేపల పెంపకం కూడా త్వరలోనే చేయనున్నామని వివరించారు. ఎఫ్‌బీవో బాలకృష్ణ, అసిస్టెంట్ ఫీల్డ్ ఆఫీసర్ జాన్‌ఉల్కాన్, పోలకంపాడు ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్షుడు సైకం వెంకటనారాయణ, దుర్గారావు, శ్రీనివాసరావు, రామారావు, గోవిందు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టుబాకో బోర్డు కార్యదర్శిగా శ్రీధర్‌బాబు!

**సాక్షి, అమరావతి బ్యూరో:** టుబాకో బోర్డు కార్యదర్శిగా అద్దంకి శ్రీధర్‌బాబును నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈయన ఉత్తరప్రదేశ్ ఐఏఎస్ కేడర్‌కు చెందిన అధికారి. గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి. బీటెక్ విద్యాభ్యాసం వడ్లమూడి విజ్ఞాన్ కాలేజీలో చదివినట్లు తెలిసింది. త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం

## భవనంపై నుంచి పడి కార్మికుడి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న మంగళగిరి రూరల్ ఎస్సై వాసు తదితరులు

**కాజ (తాడేపల్లి రూరల్) :** మంగళగిరి మండల పరిధిలో కాజ గ్రామంలో బహుళ అంతస్తు పైనుంచి వలస కూలీ కిందపడి మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. మంగళగిరి రూరల్ ఎస్సై వాసు కథనం ప్రకారం... శ్రీకాకుళం జిల్లాకు చెందిన టి.పాపారావు (30) తాపీ పని చేసేందుకు ఇక్కడకు వచ్చాడు. ఈ క్రమంలో ఉదయం నిద్రలేచి కిందకు వస్తుండగా మెట్లమీద కాకుండా బిల్డింగ్ అంచున కాలు వేయడంతో 5వ ఫ్లోర్ లోంచి కిందపడ్డాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్య



మంగళం పృథ్వీ (ఫైల్)

**ఆర్‌ఎంఎస్‌కాలనీ (తాడేపల్లి రూరల్) :** తాడేపల్లి పట్టణ పరిధిలోని ఆర్‌ఎంఎస్ కాలనీలో నివాసం ఉండే విద్యార్థి కాలేజీకి రాలేదని ఇంటికి ఫోన్ చేశారన్న నెపంతో శనివారం గుంటూరు, విజయవాడ రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం... పాలిటెక్నిక్ చదువుతున్న మంగళం పృథ్వీ కొంతకాలంగా కళాశాలకు వెళ్లడంలేదు. దీంతో కాలేజీ యాజమాన్యం పృథ్వీ తాతయ్యకు ఫోన్ చేసి కళాశాలకు రావడంలేదని తెలిపారు. ఈ విషయం స్నేహితుల ద్వారా తెలుసుకున్న పృథ్వీ ఇంటికి వెళ్లకుండా రైలు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మనవడు కనిపించడం లేదని తాత సాంబశివరావు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. శనివారం రైల్వేట్రాక్‌పై చనిపోయిన విద్యార్థి ఫొటో, సాంబశివరావు ఇచ్చిన ఫొటో పరిశీలించారు. మృతుడు పృథ్వీగా నిర్ధారించి రైల్వే పోలీసులను కలవాలని సూచించారు. గుంటూరు రైల్వే సీఐ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- రూ.3,600 కోట్లతో 16 సబ్‌స్టేషన్లు
- ట్రాన్స్‌కో ప్రణాళిక
- లింగాయపాలెం సబ్ స్టేషన్‌కు త్వరలో టెండర్లు



# అమరావతిలో జీఐ సబ్‌స్టేషన్లు

**సాక్షి, అమరావతిబ్యూరో :** అమరావతిలో విద్యుత్తు మౌలిక వసతుల కల్పన దిశగా ట్రాన్స్‌కో కార్యాచరణకు ఉపక్రమించింది. మొదటగా విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించనుంది. ఆధునిక పరిజ్ఞానంతో కూడిన జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి సీఆర్‌డీఏ ఆమోదించింది. దాంతో 16.90 చ.కి.మీ పరిధిలోని అమరావతిలో 16 జీఐ సబ్‌స్టేషన్లు నిర్మించాలని ట్రాన్స్‌కో ప్రణాళిక రూపొందించింది. దాదాపు రూ.3, 600 కోట్ల వ్యయంతో దశలవారీగా విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించాలన్నది ట్రాన్స్‌కో ఉద్దేశం.

### 16 జీఐ సబ్‌స్టేషన్లు

రాజధానిలో గ్యాస్ ఇన్సులేటెడ్ (జీఐ) సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ట్రాన్స్‌కో సమాయత్తమవుతోంది. సాధారణ సబ్‌స్టేషన్‌కు ఎక్కువ భూమి అవసరం. కానీ జీఐ సబ్‌స్టేషన్లను తక్కువ స్థలంలోనే నిర్మించవచ్చును. ప్రస్తుతం రాజధానిలో భూమి ధర చాలా ఎక్కువగా ఉన్నందున సాధారణ సబ్‌స్టేషన్ల కంటే కూడా జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణానికే ప్రభుత్వం మొగ్గ చూపింది. ఇవి ఇన్‌డోర్ సబ్‌స్టేషన్లు అయినందు వల్ల నిర్వహణ వ్యయం తక్కువగా ఉంటుంది. ఇటీవల విజయవాడ మొగల్రాజపురంలో జీఐ సబ్‌స్టేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. అదే తరహాలో దాంతో అమరావతిలో జీఐ సబ్‌స్టేషన్లనే నిర్మించాలని సీఆర్‌డీఏ ప్రతిపాదించింది. ఆ మేరకు రాజధాని అవసరాలకు 16 జీఐ సబ్‌స్టేషన్లు అవసరమని ట్రాన్స్‌కో నిర్ణయించింది. వాటిలో 220 కేవీ సబ్‌స్టేషన్లు 10 ఉంటాయి. ఒక్కో 220 కేవీ సబ్‌స్టేషన్‌కు రూ.180 కోట్లు వ్యయమవుతుంది.

440 కేవీ సబ్‌స్టేషన్లు 6 నిర్మిస్తారు. ఒక్కో 440 కేవీ సబ్‌స్టేషన్‌కు రూ.300కోట్లు వ్యయమవుతుంది. మొత్తం మీద 16 జీఐ సబ్‌స్టేషన్లను రూ.3,600 కోట్ల అంచనా వ్యయంలో ప్రణాళికను ట్రాన్స్‌కో సీఆర్‌డీఏకు సమర్పించింది.

### త్వరలో 'లింగాయపాలెం' టెండర్లు

అమరావతిలో 16 జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని దశలవారీగా చేపట్టాలన్నది సీఆర్‌డీఏ నిర్ణయించింది. అందుకే మొదటగా 8 జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. అమరావతిలో 8 చోట్ల రెండేసి ఎకరాల చొప్పున గుర్తించింది. దాంతో ట్రాన్స్‌కో కార్యాచరణకు ఉపక్రమించింది. మొదట జీఐ సబ్‌స్టేషన్‌ను లింగాయపాలెంలో నిర్మించాలని నిర్ణయించింది. అందుకోసం సీఆర్‌డీఏ రెండు ఎకరాల భూమిని కూడా కేటాయించింది. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఈ 220 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ట్రాన్స్‌కో కార్యాచరణకు ఉపక్రమించింది. వచ్చే నెలలో టెండర్లు పిలవనుంది. ఆరు నెలల్లో లింగాయపాలెం సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నది ట్రాన్స్‌కో ఉద్దేశం. ఎందుకంటే అమరావతిలో పరిపాలనా నగరం నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయి. నిర్మాణ పనులను విద్యుత్తు అవసరాలను తీర్చాల్సి ఉంటుంది. అనంతరం పరిపాలనా నగరం నిర్మిస్తున్న పరిధిలోనే మరో రెండు జీఐ సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని చేపట్టాలని యోచిస్తోంది. అందుకు మరో ఏడాది పడుతుందని భావిస్తోంది. నిధుల సమస్య లేకపోతే ఈ మూడు సబ్‌స్టేషన్లను ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# సత్తా చాటిన గుంటూరు జిల్లా గిత్తలు

**ప్రత్తిపాడు :**

ప్రత్తిపాడులో ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు ఉత్కంఠ భరితంగా జరుగుతున్నాయి. మూడు రోజులుగా స్థానిక కాకాని వెంకట్రామయ్య క్రీడాప్రాంగణంలో నందమూరి తారక రామారావు మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్రస్థాయి బండలాగుడు ప్రదర్శన పోటీలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం సబ్ జూనియర్స్ విభాగంలో పోటీలు జరిగాయి.

- వ్యవసాయ విభాగం, సబ్ జూనియర్స్ విభాగాల్లో కేశానుపల్లి గిత్తల ప్రతిభ
- ఉత్కంఠ భరితంగా సాగుతున్న పోటీలు



సబ్‌జూనియర్స్ పోటీల్లో సోమవారం బండలాగుతున్న గిత్తలు

గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చిన ఎనిమిది ఎడ్లజతలు పోటీల్లో పాల్గొన్నాయి. విజేతల వివరాలను కమిటీ సభ్యులు ప్రకటించారు.

### సబ్ జూనియర్స్ విభాగంలో సత్తా చాటిన కేశానుపల్లి గిత్తలు..

సబ్‌జూనియర్స్ పోటీల్లో కేశానుపల్లి గిత్తలు సత్తా చాటాయి. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య గిత్తలు 3,749 అడుగుల లాగి ప్రథమ స్థానం, కృష్ణాజిల్లా పెనమలూరుకు చెందిన కోయ జగన్‌మోహన్‌రావు గిత్తలు 3,474 అడుగుల లాగి ద్వితీయ స్థానం, కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరుకి చెందిన డీవీఆర్ మెమోరియల్ దేవభక్తుని సుబ్బారావు గిత్తలు 3,435 అడుగులు లాగి తృతీయ స్థానం, కృష్ణాజిల్లా ముప్వా గ్రామానికి చెందిన మండల చేతన్ గిత్తలు 3,187 అడుగులు లాగి నాల్గో స్థానం, కృష్ణాజిల్లా గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామానికి చెందిన చిలకపాటి రాజీవ్ గిత్తలు 3,000 అడుగులు లాగి ఐదో స్థానం కైవసం చేసుకున్నాయి.

### వ్యవసాయ విభాగంలో..


ఆదివారం జరిగిన వ్యవసాయ విభాగంలో విజేతలుగా నిలిచిన వారి వివరాలను కమిటీ సభ్యులు సోమవారం రాత్రి ప్రకటించారు. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి రామకోటయ్య గిత్తలు 4,200 అడుగులు లాగి ప్రథమ స్థానం, కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన దేవభక్తుని సుబ్బారావు గిత్తలు 3,955.5 అడుగులు లాగి ద్వితీయ స్థానం, ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం ఉప్పుమంగళూరు గ్రామానికి చెందిన తనుబోతు రవిశంకర్‌రెడ్డి గిత్తలు 3,865 అడుగులు లాగి తృతీయ స్థానం, గుంటూరు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన మోటమర్రి జక్రియ్య గిత్తలు 3,675 అడుగులు లాగి నాల్గో స్థానం, గుంటూరు జిల్లా పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామానికి చెందిన కొండమడుగుల హర్షవర్ధన్ గిత్తలు 3,673 అడుగులు లాగి ఐదో స్థానం కైవసం చేసుకున్నాయి. విజేతలకు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా సూరపనేని రాధాకృష్ణ వ్యవహరించారు.

## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి




## దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



## నాన్నా చెప్పవా?

### కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?




సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా కైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



## గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| y | u | r | k | v | h | t | x | n |
| u | b | f | l | a | g | i | t | e |
| e | r | y | m | s | t | m | i | b |
| u | e | n | o | e | m | r | p | b |
| g | h | n | t | i | i | a | a | r |
| n | t | b | h | t | n | f | l | i |
| o | a | k | l | o | a | t | m | d |
| t | e | e | e | o | i | x | z | g |
| d | f | i | v | b | l | x | j | e |

## నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి





## కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



## కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



## రంగులు వేయండి



# ఆశయం మంచిదే... ఆచరణ ఏదీ..?

**ప్రభుత్వ పాఠశాలల్లో పనితీరు మెరుగుపరచడానికి ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పాటుచేసింది. ఈ కమిటీలు ప్రతి నెలా క్రమం తప్పకుండా సమావేశమై పాఠశాల పనితీరుపై చర్చించి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు, పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవలసి ఉంది. పాఠశాలల కమటీలు అయితే ఏర్పాటయ్యాయి. కొందరు ఔత్సాహిక తల్లిదండ్రులకు పదవులు దక్కాయి. పదవులు తీసుకున్నవారు సంబరాలు చేసుకోవడమే తప్ప పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా కానరావడం లేదు.**



పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు



గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాక జెడ్పీ హైస్కూలు

- పాఠశాల కమిటీలు ప్రశ్నార్థకం
- ప్రభుత్వ స్కూళ్లలో లోపిస్తున్న జవాబుదారీతనం
- నామమాత్రంగా ఎస్‌ఎంసీ కమిటీలు

**తాడేపల్లి రూరల్ :** పాఠశాల యాజమాన్య కమిటీలు ఉనికిని కోల్పోతున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో, సమష్టి కృషితో పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు పాఠశాల యాజమాన్య కమిటీలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అభివృద్ధిలో విద్యార్థుల తల్లితండ్రులను భాగస్వాములను చేస్తూ కమిటీలను ఎంపిక చేశారు. కమిటీలను సమన్వయం చేసుకుంటూ సర్వశిక్ష అభియాన్ ద్వారా ఆయా పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాల్సి ఉంది. పాఠశాల పనితీరు, విద్యాభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి తరచూ ఆయా పాఠశాలలను కమిటీలు తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి.

గుంటూరు జిల్లాలో మొత్తం పాఠశాలలు 4,300 ఉండగా, అందులో 3,250 ప్రాథమిక, 1050 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. కృష్ణాజిల్లాలో 4,120 పాఠశాలలు ఉండగా, 3030 ప్రాథమిక పాఠశాలలు, 1090 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. రెండు జిల్లాల్లో మొత్తం 18లక్షల 75 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారందరి భవిష్యత్తు ఆయా పాఠశాలల తనిఖీలపై ఆధారపడి ఉంది. పాఠశాల అభివృద్ధి పథకాలు, నిధుల ఖర్చు వంటి విషయాలపై ముందుగా అవగాహన ఉండాలి. అదే సమయంలో సిబ్బంది నియామకం, వారి పనితీరు, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన, తరగతి గదుల నిర్వహణ, హాజరుశాతం పెంపు, నాణ్యమైన మధ్యాహ్నభోజనం తదితర విషయాలపై సమగ్ర సమాచారం ఉండాలి. ఎప్పటికప్పుడు తనిఖీల ద్వారా పర్యవేక్షిస్తూ ఉండాలి. ప్రతి నెలలో మూడో శనివారం విధిగా సమావేశం నిర్వహించాలి. పాఠశాలల అభివృద్ధికి సంబంధించిన చర్చ జరపాలి. కావల్సిన నిధుల కోసం నివేదికలు సిద్ధం చేయాలి.

## శిక్షణను మరిచారు

ఎస్‌ఎంసీలను నియమించిన ప్రభుత్వం అందులోని సభ్యులకు సమగ్ర శిక్షణ ఇవ్వడం విస్మరించింది. ఎస్‌ఎంసీల బాధ్యతలపై నేటికీ సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన లేదు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో జరిపామని అధికారులు రికార్డులు చూపించి సరిపెడుతున్నారు. ప్రాథమికంగా సభ్యులకు వారి బాధ్యతపై అవగాహన లేదు.

## జిల్లాల్లోని పరిస్థితి

కృష్ణా, గుంటూరు జిల్లాలలోని అన్ని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఏర్పాటయ్యాయి. ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లితండ్రులు, సంరక్షకులను సభ్యులుగా ఎన్నుకుంటారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఏర్పాటయ్యాయి. గ్రామ పంచాయితీ సర్పంచి, ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్, మేయర్ తమ విచక్షణ మేరకు పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల్లో పాల్గొనాలి. జిల్లావ్యాప్తంగా ఎక్కడా అలాంటి సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు.

## బహుళ ప్రయోజనాలు

ఎస్‌ఎంసీల పనితీరు మెరుగుపడితే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందనే అవగాహన ప్రజలు, తల్లిదండ్రుల్లో పెరుగుతుంది. ప్రధానోపాధ్యాయుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపడుతుంది. ఇటీవల ప్రభుత్వం అందజేస్తున్న కోడిగుడ్లలో కోట్ల రూపాయల అవకతవకలు జరుగుతున్నాయి. ఉపాధ్యాయులు కాంట్రాక్టర్లకు భయపడి ప్రశ్నించే సాహసం చేయడంలేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్య కమిటీలు చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది.

# ఐదో రోజుకు వీఆర్‌ఏల దీక్షలు



ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గ్రామ సేవకులు

**గాంధీనగర్(విజయవాడ) :** వేతనాల పెంపు కోరుతూ గ్రామ రెవెన్యూ సేవకులు (వీఆర్‌ఏ) చేపట్టిన రిలేనిరాహార దీక్షలు సోమవారం ఐదో రోజుకు చేరాయి. ఐదో రోజు దీక్షా శిబిరాన్ని గ్రామసేవకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సేవకుల వేతనాలు రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.6400 వేతనం సరిపోవడం లేదన్నారు. పక్కనే ఉన్న తెలంగాణ ప్రభుత్వం గ్రామ సేవకుల వేతనం రూ.10,200కు పెంచిందన్నారు. 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. నామినీలను వీఆర్‌ఏలుగా నియమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్యధోరణి వీడాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంతవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. రిలే నిరాహార దీక్షలో సంఘం ఉపాధ్యక్షుడు వివేకానంద, కార్యదర్శి బాలకాశి, నాయకులు రాధాకృష్ణయ్య, హజరత్తయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సేవలందించాలి




మాట్లాడుతున్న కల్నల్ రాములు

- కల్నల్ రాములు
- ముగిసిన గురుకుల పాఠశాలల ఆరోగ్య సిబ్బంది శిక్షణ

**చిన్న ఆవుటపల్లి(గన్నవరం రూరల్) :** వైద్య నైపుణ్యంతో విద్యార్థులకు మెరుగైన సేవలందించాలని ఏపీ సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి కల్నల్ రాములు సూచించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లోని గురుకుల పాఠశాలల్లో వైద్య సేవలందిస్తున్న హెల్త్ సూపర్ వైజర్‌లకు, స్టాఫ్ నర్సులకు ఐఎంఏ ఆధ్వర్యాన జరిగిన శిక్షణ కార్యక్రమం సోమవారం చిన్న ఆవుటపల్లిలోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాములు మాట్లాడుతూ గురుకుల విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్, ఐఎంఏ సంయుక్తంగా వైద్య సేవలు అందించాలని కోరారు. శిక్షణలో నైపుణ్యం పొందిన హెల్త్ సూపర్‌వైజర్‌లు, స్టాఫ్ నర్సులు సీనియర్ విద్యార్థులకు సైతం శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొల్లి శ్రీ కరుణామూర్తి మాట్లాడుతూ ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అనుమతితో గురుకుల పాఠశాలల్లో మరింతగా వైద్య సేవలు అందించేందుకు, సూపర్‌వైజర్‌లకు, నర్సులకు శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీఎస్‌ఎన్ మూర్తి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చందర్, ఏవో తాతినేని వెంకట సుబ్బారావు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంఎం ముఖర్జీ



**గుడివాడ :** ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా స్థానిక ఏఎన్నార్ డీఈడీ కళాశాల అధ్యాపకుడు మన్నే మహంతి ముఖర్జీ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షునిగా ఉపాధ్యాయుడు బి.శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏఎన్ఆర్ కళాశాల అధ్యాపకుడు సిరిపురపు రాజేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడ త్రివేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం సాయంత్రం ఫెడరేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని తెలిపారు. నూతన కమిటీలో ఎన్నికైన ఏఎన్నార్ కాలేజీ ఉపాధ్యాయులు ముఖర్జీ, రాజేష్‌లను ఏఎన్నార్ కళాశాల పాలకవర్గ కోశాధికారి కేఎస్‌అప్పారావు ప్రిన్సిపల్ ఎస్.శంకర్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాజశేఖర్ అభినందించారు.

# ఈనెల 30, 31 తేదీల్లో శాప్ అకాడమీల్లో ప్రవేశానికి ఎంపికలు

**విజయవాడ స్పోర్ట్స్:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా గుడివాడ, గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఏర్పాటుచేసే స్పోర్ట్స్ అకాడమీల్లో ప్రవేశానికి ఈనెల 30, 31 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో రాష్ట్ర స్థాయి ఎంపికలు జరుగుతాయని సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌వీ రమణ ఓ ప్రకటనలో తెలిపారు. గుడివాడలో బాలికల కోసం ఫెన్సింగ్, తైక్వాండో క్రీడాంశాల్లో, నరసరావుపేటలో బాలురకు వెయిట్‌లిఫ్టింగ్, తైక్వాండో క్రీడాంశాల్లో అకాడమీలను శాప్ ఏర్పాటుచేసింది. పైన తెలిపిన అకాడమీల్లో ప్రవేశానికి జిల్లా స్థాయిలో నిర్వహించిన సెలెక్షన్ ట్రయల్స్‌లో ఎంపికైన బాలబాలికలు అర్హులు. జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొనని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యత గల 18 సంవత్సరాల లోపు బాలబాలికలు కూడా రాష్ట్ర స్థాయి ఎంపికకు నేరుగా హాజరుకావచ్చు. ఎంపికకు హాజరుకాగోరే బాలబాలికలు తమ వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డులతో హాజరుకావాలి. దూర ప్రాంతాల నుంచి ఎంపికకు హాజరయ్యే బాలబాలికలకు వసతి కల్పిస్తామని డైరెక్టర్ ఎస్‌వీ రమణ పేర్కొన్నారు.

# కోచ్ పోస్టులకు రూ.50వేల డిపాజిట్ లేకుండా చూడండి

**శాప్ అధికారులకు అభ్యర్థుల వినతి**

**విజయవాడ స్పోర్ట్స్:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఇటీవల ఔట్‌సోర్సింగ్ ద్వారా తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఎంపిక చేసిన క్రీడా శిక్షకుల (కోచ్‌లు) పోస్టులకు రూ.50 వేల డిపాజిట్ కట్టాలనే నిబంధన నుంచి మినహాయించి అర్హులైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇప్పించాలని అర్హులైన అభ్యర్థులు అధికారులను వేడుకుంటున్నారు. ఈ మేరకు అభ్యర్థులు సోమవారం శాప్ అధికారులకు, విజిలెన్స్ డీఎస్పీకి వినతి పత్రాన్ని అందజేశారు. కోచ్‌పోస్టుల నియామకానికి ఎవరికీ, ఏ విధమైన డబ్బులు చెల్లించనవసరం లేదని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పత్రికా, మీడియా విలేకరుల సాక్షిగా స్పష్టం చేసినా సదరు ఔట్ సోర్సింగ్ సంస్థ రూ.50 వేలు చెల్లించి నియామక పత్రాలు తీసుకెళ్లండంటూ ఫోన్లు చేసి వత్తిడి చేస్తున్నారంటూ వినతి పత్రంలో అభ్యర్థులు వాపోయారు. కొంతమంది నిరుద్యోగ అభ్యర్థులు అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొచ్చి సదరు సంస్థకు రూ.50వేలు చెల్లించి నియామక పత్రాలు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పోస్టులకు నోటిఫికేషన్ లేక అల్లాడిపోతున్న నిరుద్యోగులకు రూ.50 వేలు చెల్లించి నియామక పత్రం తీసుకెళ్లమనడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఐసీడీఎస్‌లో ఆరుగురికి రివర్షన్

**ఒంగోలు టౌన్ :** ఐసీడీఎస్‌లో నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు పొందిన ఆరుగురిని రివర్షన్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కండిషన్ ప్రమోషన్స్ కింద పదోన్నతులు పొందిన ఆ ఆరుగురు నిర్ణీత వ్యవధిలోగా పరీక్షల్లో ఉత్తీర్ణులు కాకుండా పదోన్నతులు పొందిన విషయాన్ని సవాల్ చేస్తూ సమాచార హక్కు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.గంగాధర్ ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల ప్రాజెక్టు పరిధిలో పదోన్నతులు పొందిన ఆ ఆరుగురికి షోకాజు నోటీసులు జారీ చేశారు. వారి నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఆ ఆరుగురికి రివర్షన్ ఇచ్చి ఇప్పటివరకు వారు పొందిన వేతనాలు, అన్ని రకాల బెనిఫిట్స్ రికవరీ చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు, నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు, గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరి నుంచి రికవరీ చేయాలంటూ మహిళా శిశు సంక్షేమశాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ టీవీ శ్రీనివాస్ మూడు జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రకాశం జిల్లాలో సయ్యద్ అబ్దుల్ హాఫీజ్, ఎస్.అన్నమ్మ, గుంటూరు ప్రాజెక్టులో బి.రవికుమార్, సీహెచ్ అరుణ్‌రాణి, నెల్లూరు జిల్లాలో ఏవీ సుబ్బయ్య, ఎన్.గిరిధర్‌ల నుంచి వేతనాలు, ఇతర బెనిఫిట్స్ రికవరీ చేయడంతో పాటు వారిని తిరిగి పాత పోస్టింగ్‌లైన అటెండర్లుగా రివర్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఐసీడీఎస్‌లో మూడు జిల్లాల్లో ఒకేసారి ఆరుగురికి రివర్షన్ ఇవ్వడం సంచలనమైంది.

# పచ్చిమేత బలం

## పాడి రైతులు గడ్డి సాగుపై దృష్టి సారించాలి



పచ్చి మేత



వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాసరెడ్డి



పచ్చిమేత మేస్తున్న పాడిపశువులు

**తాడేపల్లి రూరల్ :** వ్యవసాయం తరువాత అంతటి ప్రాధాన్యత పాడిపశువుల పోషణే. కరువు పరిస్థితిలో కూడా రైతుల్ని, రైతు కూలీల్ని పాడి పరిశ్రమ ఆదుకొంటుంది. ప్రస్తుత వర్షాకాలంలో పాడిపశువులున్న ప్రతి రైతూ పచ్చిమేతను సాగుచేసుకోవాలి. తమ భూముల్లో 20 సెంట్లలో సాగు చేసుకొంటే ఏడాది పొడవునా వాటికి ఆహారం ఉంటుందని వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి సూచిస్తున్నారు.

### పశు గ్రాసం

పశుగ్రాసాల్లో ధాన్యపు జాతికి చెందినవి, కాయ జాతికి చెందినవి ఉంటాయి. ధాన్యపు జాతి పశుగ్రాసాలు జొన్న జాతికి చెందినవి. వీటిలో పిండి పదార్థాలు ఎక్కువ. ఏక వార్షిక పశుగ్రాసాలుంటాయి. పంప్‌చారి జొన్న, స్వీట్, సూడాన్‌గడ్డి, మొక్కజొన్న, సజ్జ వంటివి ఏకవార్షికాలు.

### ధాన్యపు జాతి

జొన్నలో ఎస్ఎస్‌జీ 59–8 రకం మూడు కోతలుగా ఎకరానికి 18 టన్నులు పచ్చిమేతను ఇస్తుంది. ఇందులో ఆకుశాతం ఎక్కువగాను, కాండం సన్నగా ఉంటాయి. కాబట్టి పశువులు తినడానికి ఇష్టపడతాయి. ఇక మొక్కజొన్నను పచ్చిమేతగా వాడితే పాల దిగుబడి పెరుగుతుంది. మొక్కజొన్న సాగు చేయాలనుకునే రైతులు ముందుగా సాగు చేయబోయే పొలాన్ని మెత్తగా దున్ని గుల్లగా చేయాలి. వరుసల మధ్యలో 20 సెంటీమీటర్ల దూరం ఉండేలా విత్తనాలు నాటాలి. ఎకరానికి 20, 24 కిలోల విత్తనాలు సరిపోతాయి. రైతులు మంచి రకాలు ఎంచుకోవాలి. సజ్జలో రెండుసార్లు గడ్డిని తీసుకోవచ్చు. ఈ గడ్డి ఎకరానికి 16 నుంచి 20 టన్నులు పచ్చిమేతగా ఇస్తుంది.

### కాయ జాతి

తాడేపల్లి మండలంలోని చిర్రావూరు, మెల్లెంపూడి, తాడేపల్లి, ఉండవల్లి, పెనుమాక, గుండిమెడ, పాతూరు, ఇప్పటం, కొలనుకొండ గ్రామాలలోని నల్లరేగడి సారవంతమైన భూముల్లో పిల్లిపెసర వేసుకోవచ్చు. ఖరీఫ్‌లో కాని, రబీలో కాని నీటి సౌకర్యం ఉన్న రైతులు ఎప్పుడైనా వేసుకోవచ్చు. విత్తనాలు వెదజల్లే పద్ధతిలో అయితే 8, 10 కిలోల విత్తనాలు చల్లుకొంటే సరిపోతుంది. కోత సమయంలో రెండు నీటి తడులు అందించాలి. ఎకరానికి 8 టన్నుల దిగుబడి వస్తుంది.

### పచ్చ జొన్న

నల్లరేగడి, ఒండ్రుమట్టి నేలలు పచ్చజొన్న సాగుకు అనుకూలం. వీటిలో గింజ పచ్చిమేత ఇచ్చే సీఎస్‌వీ 15, నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు తప్పనిసరిగా వాడాలి. ఎకరాకు 10 నుంచి 15 టన్నుల దిగుబడి వస్తుంది.

### గడ్డి రకాలు ఇవే

సీఎస్‌హెచ్ 13, చిట్టిజొన్న ఎస్‌వీవీ 84, ఎస్ 13, 14, ఏజ్ 140, [illegible] యర్ ఏబీఎస్, ఎస్‌బీ 21, బీఎస్ 2, కో1, 2, 3 రకాలున్నాయి. వరుసల మధ్య 60–80సెంటీమీర్ల దూరంలో ఉండేలా పిలకలు రెండు కనుముల మొక్కలు నాటుకోవాలి. మొదటి కోత 60 నుంచి 70 రోజులకు వస్తుంది. ఆ తర్వాత 40 రోజులకు గడ్డి కోసుకోవచ్చు. ఈ జాతి గడ్డిని రైతులు సాగు చేసుకుంటే పాడి పశువుల నుంచి ఆశించిన మేర దిగుబడి పొందవచ్చని పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి అంటున్నారు.

# నిమజ్జన ఊరేగింపులో ఉద్రిక్తత

- మహిళతో వ్యక్తి అసభ్య ప్రవర్తన
- నిందితుడిపై చర్యలు తీసుకోవాలంటూ బంధువుల ధర్నా



ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం

**రొంపిచర్ల :** వినాయక నిమజ్జన ఊరేగింపులో ఓ వ్యక్తి మహిళతో దురుసుగా వ్యవహరించడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. వివరాల్లోకి వెళితే.. రొంపిచర్లలో వినాయక విగ్రహ నిమజ్జనాల్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ సామాజిక వర్గానికి చెందిన ఊరేగింపు చెరువుగట్టు సెంటర్ వద్దకు రాగానే పీకల దాకా మద్యం తాగిన వ్యక్తి ఆ సమయంలో అటుగా వెళుతున్న మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధిత మహిళ, ఆమె బంధువులు చెవురు గట్టు సెంటర్‌లో ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. నిందితులపై కేసు నమోదుచేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో రూరల్ సీఐ ప్రభాకర్ హుటాహుటిన రొంపిచర్లకు చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడ్ని విచారించారు.

# సర్పంచ్‌గా సరస్వతికే అధికారం

- కొనసాగమంటూ హైకోర్టు తీర్పు
- టీడీపీ పాలకులకు చెంపపెట్టు



**యడ్లపాడు :** పాలకులు కక్ష కట్టినా..అధికారులు వారికి అండగా నిలిచినా.. చివరకు న్యాయమే గెలిచింది. మండలంలోని లింగారావుపాలెం 2013లో గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఆలోకం సరస్వతి ఎన్నికైన నాటి నుంచి ఆమెపై అధికార పార్టీ అనేక రకాలుగా కక్ష సాధింపు చర్యలు చేస్తూనే ఉంది. గతేడాది అక్టోబర్ 7న కలెక్టర్ ఆమెను సర్పంచ్‌గా వైదొలగాలంటూ ఉత్తర్వుల్ని ఇచ్చారు. దీంతో తనపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని, విచారణ చేసి చట్టపరంగా తనకు న్యాయం చేయాలని సర్పంచ్ సరస్వతి పంచాయతీరాజ్ శాఖకు అప్పీల్ చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం కూడా నిర్ణయాన్ని ప్రకటించకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో హైకోర్టును ఆశ్రయించారు. 38133/2016గా నమోదైన ఈ కేసు విచారణ అనంతరం సదరు సర్పంచ్ చేసుకున్న అప్పీల్‌పై ప్రభుత్వ తమ నిర్ణయాన్ని ప్రకటించే వరకు సర్పంచ్‌గానే కొనసాగాలని కలెక్టర్ ఆదేశాలను రద్దు చేస్తూ న్యాయస్థానం నవంబర్ 7న ఉత్తర్వులను జారీ చేసింది. చెక్ పవర్‌ను కూడా పునరుద్ధరించాలని ఈ ఏడాది ఫిబ్రవరి 10వ తేదీన అధికారులను ఆదేశించింది. గతంలో సర్పంచ్ అప్పీల్‌కు సమాధానంగా ప్రభుత్వం కలెక్టర్ ఉత్తర్వులను సమర్థిస్తూ జూన్ 16న జీవో ఇచ్చింది. కలెక్టర్ నుంచి తిరిగి మరోమారు సర్పంచ్‌ను తొలగించాల్సిందే నంటూ జులై 1న ఆదేశాలు తెచ్చారు. పాలకులు హడావిడిగా జులై 3న ఇన్‌చార్జిగా ఉప సర్పంచ్ ఆలోకం మల్లేశ్వరిని నియమించారు. దీనిపై సరస్వతి తిరిగి కోర్టుకు వెళ్లడంతో ఆగస్టు 22న ప్రభుత్వ, కలెక్టర్ ఉత్తర్వులను తాత్కాలికంగా రద్దు చేస్తూ తీర్పు నిచ్చింది. దీని ప్రకారం ఆలోకం సరస్వతి తిరిగి సర్పంచ్ కొనసాగనున్నారు.

# సర్పంచులను చులకనగా చూడటం తగదు

## సంఘం సర్వసభ్య సమావేశం తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు

**గుంటూరు వెస్ట్ :** గ్రామ పాలన వ్యవస్థలో కీలకమైన సర్పంచులను చులకనగా చూడటం తగదని, వారి అధికారాల్ని గౌరవించాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం సీతానగరంలోని జిల్లా సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా సంఘం అధ్యక్షుడు కాటూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వీరాంజనేయులు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఇళ్ల నిర్మాణం, లేఅవుట్ల అనుమతి మంజూరు గతంలో మాదిరిగా సర్పంచులకే కేటాయించాలన్నారు. ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి తక్షణమే అనుమతులివ్వాలన్నారు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు నిధులు మంజూరు చేయాలన్నారు. సంఘం అధ్యక్షుడు కాటూరి మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుంచి సర్పంచులకు గౌరవ వేతనాలు అందడం లేదన్నారు. ఇప్పటి వరకు రావాల్సిన రూ. 2.64 కోట్లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయడంతో పాటు ప్రతి నెలా ట్రెజరీ నుంచి జీతాలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలవల్ల గ్రామాల్లో అంటువ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు మన్నెం సుజాత, జల్లా మహిళా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు గోగినేని వసుధ, ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ సంధాని, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చల్లా నారపరెడ్డి, సర్పంచులు చిరుమామిళ్ల కృష్ణారావు, గణేష్, యాదవరావు, బి.యేసోబు పాల్గొన్నారు.

# రేమిడిచర్ల, వెల్లటూరుల్లో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో పర్యటన

సాక్షి ఎఫెక్ట్..

**బొల్లాపల్లి :** విష జ్వరాల బాధితులకు వారం రోజుల పాటు వైద్య శిబిరం నిర్వహించి సేవలు అందజేస్తామని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ఎం. శ్యామలాదేవి తెలిపారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడారు. మండలంలోని రేమిడిచర్ల, వెల్లటూరు గ్రామాల్ని సందర్శించినట్లు తెలిపారు. రెండు గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆమెతో పాటు వైద్యులు సయ్యద్ ఇబ్రహీం, హెచ్ఎస్ రవి, వైద్య సిబ్బంది ఉన్నారు.

# గంగమ్మ ఒడికి గణనాథులు



చిలకలూరిపేటలో వాహనాల్లో నిమజ్జనానికి ప్రదర్శనగా తరలివెళ్తున్న గణనాథులు



చిలకలూరిపేటలో ప్రదర్శనగా తరలివెళ్తున్న గణనాథులు



తెనాలి మండలం చినరావూరు బాలాజీనగర్‌లో అశ్వ వాహనంపై గణేష్

మేళతాళాలు.. తీన్‌మార్ వాయిద్యాలు..వసంతాల రంగుల జల్లులు..యువత కోలాహలం నడుమ చవితి గణనాథులు సోమవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని ఉత్సవ మూర్తులను భక్తి శ్రద్ధలతో పూజించి, వీధుల్లో ఘనంగా ఊరేగించారు. అనంతరం వాగులు, చెరువులు, నదుల్లో నిమజ్జనం చేశారు. –సాక్షి నెట్‌వర్క్



భట్టిప్రోలు మండలం కనగాల వద్ద వినాయకుడి నిమజ్జనం





50 కేజీల లడ్డూ.. ఇన్‌సెట్.. సొంతం చేసుకున్న లడ్డూతో పులుసు వెంకటరెడ్డి

## ■ రూ.4.90 లక్షలు పలికిన లడ్డూ ప్రసాదం

రెంటచింతలలోని ఆనందపేట కాలనీలో వినాయక చవితి సందర్భంగా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 50 కేజీల లడ్డూ ప్రసాదం బహిరంగ వేలం పాటలో రూ.4.90 లక్షల రికార్డు ధర పలికింది. పులుసు వెంకటరెడ్డి ఈ వేలంలో 50 కేజీల లడ్డూతో పాటు సుమారు రూ.80వేల విలువైన బంగారు లాకెట్‌ను కైవశం చేసుకున్నారు. కిందట ఏడాది ఇక్కడి లడ్డూను సతీష్ అనే వ్యక్తి రూ.4.50 లక్షలకు దక్కించుకున్నారు.

–రెంటచింతల

# స్పోర్ట్స్ మీట్ బ్రోచర్ విడుదల



స్పోర్ట్స్ మీట్ బ్రోచర్ విడుదల చేస్తున్న అజయ్, శివమ్ తదితరులు

గుంటూరు స్పోర్ట్స్ : స్కూల్ గేమ్స్ అండ్ యాక్టివిటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో తొలి గుంటూరు జిల్లా స్పోర్ట్స్ మీట్–2017 నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ హనుమంతు అజయ్ తెలిపారు. సోమవారం స్థానిక సంగడిగుంటలోని ఎల్‌ఆర్ కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో స్పోర్ట్స్ మీట్ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ స్కేటింగ్, టెన్నిస్, ఆథ్లెటిక్స్ క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

ఇతర వివరాలకు 95151 97355, 97058 11300, 88855 85572 నంబరులో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు శివమ్ ఠాగూర్, బర్కతుల్లా, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి మైత్రి మహిళ శిక్షణ తరగతులు

పాతగుంటూరు : సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో మెహందీ, నెయిల్ ఆర్ట్ కోర్సుల్లో శిక్షణ తరగతులు ఈ నెల 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 5 వరకు నిర్వహించనున్నారు. కోన్ ప్రిపరేషన్, బేసిక్ స్ట్రోక్స్, చిల్డ్రన్ స్పెషల్ డిజైన్స్, అరబిక్ డిజైన్స్, బెంగాల్ డిజైన్స్, ఇండియన్ డిజైన్స్, పార్టీ మెహందీ(టటూస్ స్టైల్ విత్ గ్లిట్టర్స్), బేసిక్ నెయిల్ ఆర్ట్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ ఇస్తారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు పేరు నమోదు చేయించుకోవాలి. ఫీజు రూ.600 చెల్లించాల్సి ఉంది. వివరాలకు షీ షైన్ హెర్బల్ బ్యూటీ పార్లర్, గాయత్రి బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్, ఆపోజిట్ విజేత సూపర్ మార్కెట్, బృందావన్ గార్డెన్స్, గుంటూరులో కానీ, సెల్ : 96663 72301 నంబరులో సంప్రదించగలరు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు అందజేస్తారు. శిక్షణకు వచ్చే వారు మెహందీ కోన్స్, సిజర్స్, సెల్లో టేప్, పాలిథిన్ కవర్స్, లాంగ్ ప్లెయిన్ నోట్ బుక్, పెన్సిల్ తమ వెంట తెచ్చుకోవాల్సి ఉంది.

# క్రీడలతో మానసిక వికాసం

**ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట రూరల్ : క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు సాయితిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఖేల్‌కూడ్ ఆటల పోటీల ముగింపు కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయి తిరుమల ఎన్‌వీఆర్ కళాశాల చైర్మన్ నల్లబొతు వెంకట్రావు మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లి బ్రహ్మయ్య, పాఠశాల అధ్యక్షుడు యేల్చూరి లక్ష్మీకాంతారావు, కార్యదర్శి మిరయాల నాగప్రసాదరావు, కార్యదర్శి కాకుమాను రాఘవరవావు, కోశాధికారి నూకా వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ కె.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# రసవత్తరంగా క్రికెట్ మ్యాచ్

నరసరావుపేట రూరల్ : ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలోని ఏసీఏ, ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న అండర్–16 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా సోమవారం గుంటూరు– ప్రకాశం జిల్లాల మధ్య రెండో రోజు మ్యాచ్ కొనసాగింది. మొదటి రోజు 212 పరుగులకు గుంటూరు జట్టు ఆలౌట్ అవడంతో బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు 161 పరుగులకే కుప్పకూలింది. జట్టులో కిరణ్ అత్యధికంగా 37 పరుగులు సాధించాడు. గుంటూరు జట్టులోని బౌలర్లు అభిషేక్, హర్షలు చేరో మూడు వికెట్లు తీసుకున్నారు. దీంతో మొదటి ఇన్నింగ్స్‌లో గుంటూరు జట్టుకు 51 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన గుంటూరు జట్టు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేసింది. జి.కార్తీక్ రెడ్డి 68 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, ఎస్‌కె రషీద్ 36, ఎం.మహిమ 15 పరుగులతో బ్యాటింగ్ కొనసాగిస్తున్నారు. అండర్–16 రాష్ట్ర సెలక్షన్ కమిటీ సభ్యుడు కృష్ణమోహనరావు, ఏసీఏ సభ్యుడు సీతాపతిరావు, జిల్లా సెలక్టర్ అమర్‌నాథ్, ఏసీఏ కోచ్ కృష్ణ, గ్రౌండ్ కోఆర్డినేటర్ పురుషోత్తమరావు మ్యాచ్‌ను పర్యవేక్షించారు.

## 5 నుంచి వాహన ఆన్‌లైన్ నంబర్ల వేలం

నగరంపాలెం : సెప్టెంబర్ 5వ తేదీ నుంచి వాహనాల ప్రీమియం నంబర్లు (ఆన్‌లైన్ సిరీస్) వేయనున్నట్లు జిల్లా ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. డీలర్ల వద్ద ప్రీమియం నంబర్లకు రూ.100 ఫీజు చెల్లించిన వారు మాత్రమే ఈ నంబర్ల వేలంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. నాన్ ట్రాన్స్ పోర్టుకు సంబంధించి ఏపీ 07డీజే, ట్రాన్స్‌పోర్టు వాహనాలకు ఏపీ 07టీకే సిరీస్‌లోని నంబర్లు కేటాయిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 5న ఏపీ07డీజే– 1, 9, 999, 7న 99, 555, 666, 888, 3333, 4444, 5555, 12న 444, 567, 786, 1116, 3366, 3456, 4455, 13న 3, 111, 306, 2345, 3636, 3663, 3699, 4545, 4554, 4567, 4599, 5678, నెంబర్లకు వేలం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## 31న రైఫిల్ షూటింగ్ జిల్లా జట్ల ఎంపిక

గుంటూరు స్పోర్ట్స్ : జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31న ఉదయం 10 గంటలకు అండర్–14, 17 బాలబాలికల విభాగాల్లో జిల్లా రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపిక జరుగుతుందని అసోసియేషన్ కార్యదర్శి చిరంజీవి సోమవారం వెల్లడించారు. ఎంపికలు అమరావతి రోడ్డులోని ఇండియన్ రైఫిల్ షూటింగ్ అకాడమీలో ఉంటాయని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రం, సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు 99495 79893 నంబరులో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



పి.కల్యాణ్, యర్రబాలెం, మంగళగిరి మండలం





కుమార్, చెరుకుపల్లి



పి.చందన, ఐపీడీ కాలనీ, గుంటూరు




ఎస్.కె.నజీమా, మోని, ఆషు, గుంటూరు

# విఘ్నాలు మాపు విఘ్నేశ్వరా..!

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మట్టి వినాయకులను కొలిచే వారిని ప్రోత్సహించేందుకు గాను 'కార్పొరేట్ వెంచర్స్' ఆధ్వర్యంలో 'సాక్షి' నిర్వహిస్తున్న 'సెల్ఫీ విత్ గణేశా'కు విశేష ఆదరణ లభిస్తోంది. వాతావరణాన్ని దెబ్బతీసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పక్కన బెట్టి మట్టి ప్రతిమలను ఆరాధిస్తూ భక్తులు ప్రకృతిపై ప్రేమను చాటుకుంటున్నారు. మట్టి విగ్రహాలతో సెల్ఫీ దిగి ఆ ఆనందాన్ని 'సాక్షి'తో పంచుకుంటున్నారు. వాటిలో కొన్నిచిత్రాలు..! – సాక్షి, గుంటూరు



మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్టించి కార్పొరేట్ వెంచర్స్ అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి 9177161717కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.



వి.వీరు, కొత్తపేట, గుంటూరు



కె.ప్రవంతి, తాడేపల్లి



ఎ.వెంకటేశ్వరరావు, చైతన్యపురి, గుంటూరు



ఎ.రామకోటేశ్వరరావు, రొంపిచర్ల, గుంటూరు



ఆర్.పవన్‌కుమార్, సాల్ట్ బజార్, తెనాలి



కె.శ్రీనివాసరావు, శ్యామలానగర్, గుంటూరు



పి.శశికళ, వినుకొండ



డి.శివ, పాలువాయి, రెంటచింతల మండలం



టి.మల్లికార్జునా చారి, కంభంపాడు, మాచర్ల మండలం



ఈదర సంయుక్త, కొరిటెపాడు, గుంటూరు



కృష్ణారెడ్డి, బాపట్ల



శ్రీరాం, బాపట్ల

త్యాగయ్య.. క్షేత్రయ్య... రామదాసులు
తనివి తీర వినిపించినది
నాడునాడులా కదిలించేది
వాడవాడలా కరిగించేది
చక్కెర మాటల మూట
చిక్కని తేనెల ఊట
మంచు ముత్యాల పేట..
మధురామృతాల తేట..

..అని తెలుగు భాష గొప్పదనాన్ని ఎలుగెత్తి చాటాడు దేవులపల్లి కృష్ణశాస్త్రి. దేశభాషలందు తెలుగు లెస్స అని కవనాలను ప్రోత్సహించాడు విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయలు. వ్యవహారిక భాషోద్యోమానికి సర్వ శక్తులొడ్డాడు గిడుగు. ఆధునిక సాహిత్యానికి మెరుగులద్ది అడుగు జాడలు వదిలాడు గురజాడ. అక్షరమక్షరంలో అగ్నిశిఖలు రగిలించి సరికొత్త పంథా సృష్టించాడు శ్రీశ్రీ. భాష మనుగడను కాపాడటానికి ఒక్కొక్కరూ సమిధలుగా మారి భావితరాలకు సంపదగా ఎనలేని వారసత్వ సాహిత్య సంపదనిచ్చారు. వారందరికీ జ్యోతలు తెలుపుతూ.. వారి సేవలను తలుచుకుంటూ నేడు మాతృభాష దినోత్సవం సందర్భంగా 'సాక్షి' కథనం.

– తెనాలి, పాతగుంటూరు, యడ్లపాడు, సాక్షి ఎడ్యుకేషన్

## సానుకూల ప్రకటన రాకుంటే రోడ్లపైకే..



మాతృభాష అభివృద్ధికి ఎంతోకాలంగా పోరాడుతున్నాం. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నపుడు హైదరాబాద్‌లో నిరసన దీక్షలు చేశాం. అధికారంలోకి రాగానే భాషాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. 2013లో కిరణ్‌కుమార్‌రెడ్డి భాషా మంత్రిత్వశాఖ ఏర్పాటు చేశారు. 2014లో విభజనతో బడ్జెట్ లేక నిరుపయోగమైంది. 2015లో విజయవాడ సభ నిర్వహించాం. సీఎం స్పందించి తెలుగు భాష ప్రాధికార సంస్థ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కమిటీ నివేదిక నెలలోగా వస్తుందని చెప్పారు. ఏమీ జరగలేదు. మంగళవారం సీఎం స్పష్టమైన ప్రకటన చేయకుంటే రోడ్లపైకి వస్తాం. ఉద్యమం చేస్తాం.

– డాక్టర్ సామల లక్ష్మణబాబు, అధ్యక్షుడు, తెలుగు భాషోద్యమ సమాఖ్య, తెనాలి

## ప్రభుత్వ కార్యకలాపాలు తెలుగులోనే జరగాలి




ప్రభుత్వ జీవోలను తెలుగులో తీసుకువస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించినప్పటికీ అది వాస్తవ రూపం దాల్చలేదు. ఆంగ్లంలోనే జీవోలు, ప్రభుత్వ శాఖల మధ్య ఉత్తర, ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులందరూ తెలుగు భాషను ఒక సబ్జెక్టుగా ఎంపిక చేసుకోవడాన్ని తప్పనిసరి చేయాలి. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు అకాడమిని హైదరాబాద్ నుంచి ఏపీకి తీసుకురావడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించకపోవడం సరికాదు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు మేలు జరగాలంటే ఇక్కడ కూడా అకాడమీ రావాలి.

– కేఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ



# తేనె పలుకుల తెలుగు



## పరిపాలన తెలుగులో జరగాలి...



తెలుగు భాషా దినోత్సవాలు నిర్వహించడం కాదు. పరిపాలన మొత్తం తెలుగులోనే జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎప్పటి నుంచో ఈ డిమాండ్ ఉన్నా పరిపాలన మొత్తం ఇంగ్లిష్‌లోనే జరుగుతోంది. 1976లో డిగ్రీ వరకు తెలుగు మీడియం ఉండాలని నిర్ణయించింది. ఆ మేరకు తెలుగు అకాడమి పుస్తకాలు అందుబాటులో తీసుకొచ్చింది. ఇప్పుడు ఆ స్ఫూర్తి కొరవడింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే ఇంగ్లిష్‌పై మోజు ఎక్కువ. ప్రభుత్వం ఏమాత్రం చొరవ చూపకపోవడం బాధాకరం.

– వేజళ్ల ఉమామహేశ్వర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, తెనాలి

## నిర్బంధ విద్యగా ప్రవేశపెట్టాలి..



ప్రపంచం మొత్తంలో సుమారు ఆరు వేల భాషలు ఉండగా వాటిలో వేల భాషలు అంతరించే ప్రమాదం ఉందని యునెస్కో ఎప్పుడో ప్రకటించింది. పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు తమ భాషల అభ్యున్నతికి చక్కగా పాటు పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా భాష ప్రాధాన్యాన్ని గుర్తించాలి. విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకూ తెలుగు భాషను నిర్బంధ విద్యగా ప్రవేశపెట్టాలి.

– హేమలత, ఉపాధ్యాయిని, రచయిత్రి, యడ్లపాడు

## ప్రభుత్వానికి చిత్తశుద్ధి కావాలి..



మనిషి పుట్టుకతోనే భాషతో బంధం ఏర్పడుతుంది. మాతృభాషలో రాణిస్తేనే మనిషికి ఏ భాషపై నైనా పట్టు దొరుకుతుంది. అలాంటి వారు ఏ రంగంలో నైనా రాణిస్తారు. మనిషికి తల్లి తర్వాత స్థానం భాషదే. అంత ప్రాధాన్యం కలిగిన భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే. ప్రపంచ భాషల కంటే తెలుగు మధురమైంది. సరళమైంది. భాష సంరక్షణకు ప్రభుత్వంతో పాటు యువతకు కూడా చిత్తశుద్ధితో ముందుకు రావాలి.

– సయ్యద్ జానీబాషా, రచయిత, గుంటూరు

## మన భాష వద్దనడం దౌర్భాగ్యం..

మనం నిత్యం తెలుగులో సంభాషించాలి. భావితరాలకూ భాషపై మక్కువ కలిగించాలి. భాష జీవనదిలా సాగాలి. భాష కనుమరుగు కాకుండా చూడాలి. ప్రాచీన సాహిత్యాన్ని నేటి తరానికి వారసత్వ సంపదగా అందించే ప్రయత్నం జరగాలి. అందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. సాదాసీదా పనులో ఆ పని కాదు. యజ్ఞంలా చేయాలి. అప్పుడే భాషకు మనుగడ.

– తుర్లపాటి శంభయాచార్య, సంకీర్తనోపాసకుడు



## హోదా వచ్చినా..

తెలుగుకు ప్రాచీన భాష హోదా వచ్చినా ఉపయోగం ఏం జరిగింది. కన్నడ, తమిళ భాషలు మాట్లాడేవారితో మన పోటీపడలేకపోతున్నాం. ఇంగ్లిష్‌పై మోజు ఏమాత్రం తగ్గడం లేదు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కొంత ప్రయత్నం జరిగింది. ఇప్పుడు నినాదాలు చేసినంతగా కృషి జరగడం లేదు.



– అలపర్తి వెంకట సుబ్బారావు, బాలసాహితీ వేత్త, దుగ్గిరాల